01ATP25F_01ATP25F.qxd 25-11-2024 PM 11:04 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

మంగళవారం 26 నవంబర్ 2024 పేజీలు : 04

భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

నూతన రోడ్డు నిర్మాణానికి
భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

కంబదూరు, నవంబర్ 25 ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాలకు రవాణా సౌకర్యాలు మెరుగుపరచాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ల్యోమని కళ్యాణదుర్గం కూటమి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అన్నారు. కంబదూరు మండల పరిధిలోని కోటగుడ్డం గ్రామం వద్ద కంబదూరు-పేరూరు నూతన రహదారి నిర్మాణానికి సోమవారం ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ.. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో రోడ్లు అద్వానంగా ఉన్నాయని నిధులు మంజూరు చేయాలని తాను అసెంబ్లీలో అడిగిన వెంటనే నిధులు మంజూరు చేసినందుకు చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. కంబదూరు మండల క ఏంద్రం నుంచి 13.2 కిలోమీటర్ల రోడ్డునిర్మానానికి 23 కోట్లు నిధులతో ప్రతిపాదన రూపొందించమన్నారు. రోడ్డు నిర్మాణానికి నిధులు తక్కువగా ఉండడంతో కాంట్రాక్టు పనులు చేయలేని పరిస్థితి సొంత కంపెనీని ఒప్పించి పనులు చేపట్టేందుకు ముందుకొచ్చామన్నారు. వచ్చే 14 నెలల్లో రోడ్డు నిర్మాణం పనులు పూర్తి చేస్తామని తెలియజేశారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ.. హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి రామ్మోహన్ చౌదరి, రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ వై.వి.రమేష్, కన్వీనర్ శివన్న, రాష్ట్ర రైతు కార్యదర్శి మాజీ ఎంపిపి లక్ష్మీనారాయణ, దండా వెంకటేషులు, మాజీ సర్పంచు శ్రీరాములు, మాజీ వైస్ ఎంపిపి తలారి ఎర్రిస్వామి, సీనియర్ నాయకులు ఆవుల తిప్పేస్వామి, లింగా సురేంద్ర తదితర కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ధర్మవరం పట్టణం పరిశుభ్రంగా ఉంచడంలో
ప్రజలు భాగస్వామ్యం కావాలి

- పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన మంత్రి సత్యకుమార్ యాదవ్

పారిశుద్ధ్య పనులను చేస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

ధర్మవరం, నవంబర్ 25 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సోమవారం ధర్మవరం పట్టణంలోని ప్రధాన కాలువల పూడిక తీయుట కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధర్మవరం పట్టణాన్ని ఒక స్వచ్ఛ, సుందర నగరంగా రూపుదిద్దే భాగంగా చేపట్టిన

మాట్లాడుతున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

శానిటేషన్ పనులు, మంచి నీరు సరఫరా ప్రాజెక్టుల గురించి వివరిస్తూ, 62 కోట్ల 68 లక్షల రూపాయల నిధులతో అమృత్ పేస్ వన్, పేస్ టు కింద పనులను చేపడుతున్నట్లు తెలిపారు. పట్టణంలో శుభ్రత, సుందరీకరణం, హిందూ స్మశాన వాటికలో బరేల్ గ్రౌండ్ నిర్మాణం వంటి అనే అభివృద్ధి కార్యక్రమాలు కూడా సమన్వయంగా కొనసాగుతున్నాయి. ధర్మవరం పట్టణాన్ని ఒక పరిశుభ్రమైన, ఆకర్షనీయమైన నగరంగా తీర్చి దిద్దే దిశగా ప్రభుత్వం పనులు చేపడుతోంది. ఈ కార్యక్రమంలో ప్రజలు భాగ్యస్వామ్యం ఎంతో ముఖ్యం. కేవలం మున్సిపల్ సిబ్బంది, సహకరించి పరిసరాలను శుభ్రంగా ఉంది, వ్యాధుల నివారణ, చదువు, శ్రద్ధ పెంచే దిశగా ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో చురుకైన పాత్ర పోషించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం పట్టణ మంతటా పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించడానికి మున్సిపల్ కమిషనర్, ఎన్జీఓల సహకారం అవసరమని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూధన్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్‌కుమార్, పారిశుద్ధ్య కార్మికులు ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజకీయంగా నాయకులు మాత్రమే కాదు. ప్రజలు, విద్యార్థులు కూడా భాగస్వాములవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. పట్టణంలోని ఎన్జీఓలు, స్థానిక ప్రజలు, విద్యార్థులు

టి.సి.వరుణ్ అను నేను....అంటూ
ఆనందోత్సవాల మధ్య అహుడా చైర్మన్ ప్రమాణ స్వీకారం

అనంతపురం ఓల్డ్ టౌన్ నవంబర్ 25 ప్రభాతవార్త

టి సి వరుణ్ అను నేను అంటూ. ....అనంతపురం హిందూపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ గా టి సి వరుణ్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ఆనందోత్సవాల మధ్య ఘనంగా సాగింది.

అనంతపురం ఉమ్మడి జిల్లాకు చెందిన పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరై వరుణ్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతపురం నగరంలోని వరుణ్ ఇంటి వద్ద నుండి ఉదయం 10 గంటలకు ర్యాలీగా



ప్రారంభమై అనంతపురం నగర వీదుల గుండా అహుడా కార్యాలయానికి చేరుకొనగా వేద పండితుల ఆశీర్వచనాల మధ్య ఆహ్ కూడా కార్యదర్శి గౌరీ శంకర్ టీసీ వరుణ్ ను వేదిక మీదికి సాధరంగా ఆహ్వానించి ప్రమాణ స్వీకారం చేయించారు. హిందూ, క్రిస్టియన్, ముస్లిం మత పెద్దలు ఆశీర్వచనం అనంతరం అహుడా కార్యాలయంలోని చైర్మన్ చాంబర్లో కుటుంబ సభ్యుల మధ్య చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించారు. వరుణ్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో అహుడా చైర్మన్ గా అవకాశం వచ్చిందని చైర్మన్ పదవి అలంకారం కోసం కాదని బాధ్యతాయుతమైన పదవిగా స్వీకరిస్తున్నారని అనంతపురం ఉమ్మడి జిల్లాలోని 56 మండలాల పరిధిలో అహుడ అభివృద్ధి ఎలా ఉంటుందో చేసి చూపిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలు అనధికారలే ఆ ఓట్లలో ప్లాట్ లుకొని మోసపోవద్దని హితవుపలికారు. అనధికార లేఅవుట్లు వేసిన విక్రయదారులు లేఅవుట్లను క్రమబద్ధీకరించుకోవాలని లేని పక్షంలో చర్యలు తీసుకుంటామని తీవ్ర హెచ్చరిక జారీ చేశారు

ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన పలువురు ప్రముఖులు

అనంతపురం హిందూపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ టి సి వరుణ్ ప్రమాణ స్వీకారోత్సవానికి మంత్రి సత్య కుమార్ అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ తెలుగుదేశం పార్టీ ధర్మవరం ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, సింగనమల

ఎమ్మెల్యే బండార శ్రావణి శ్రీ, రాయదుర్గం ఎంఎల్ఏ కాలవ శ్రీనివాసులుతో పాటు జిల్లాలోని పలువురు రాజకీయ ప్రముఖులు వ్యాపారవేత్తలు కార్యక్రమానికి హాజరయ్యారు.

అర్జీలను సత్వరమే పరిష్కరించండి : జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

పుట్టపర్తి (కలెక్టరేట్), నవంబర్ 25, ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందే అర్జీలను సత్వరమే పరిష్కరించాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పుట్టపర్తి కలెక్టర్ లోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పిజిఆర్ఎస్)లో కలెక్టర్ పాల్గొని జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ప్రజల నుండి వివిధ సమస్యలతో కూడిన 215 అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయసారథి, పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, జిల్లా పంచాయతీ అధికారి సమత ,డిఆర్‌డిఎ పిడి నరసయ్య వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి సంబంధించి అర్జీలో రూపంలో వచ్చే సమస్యలపై సత్వరమే స్పందించడంతోపాటు నిర్ణీత గడువు లోపల సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించిసకాలంలో నాణ్యతగాపరిష్కరించా లన్నారు. ఈ విషయమై ప్రతిరోజు మానిటరింగ్ చేయాలని అర్జీలను ఎలాంటి పెండింగ్ ఉంచరాదని, ఈ విషయంలో అలసత్వం ఉండరాదని కలెక్టర్ హెచ్చరించారు. మండల స్థాయి అధికారులు అర్జీలను పరిశీలించి సంబంధిత శాఖలకు పంపాలని ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఈ ఆఫీసు ద్వారానే ఫైల్స్ ప్రత్యుత్తరాలు జరగాలని తద్వారా పనులన్నీ వేగవంతంగా సులభతరంగా అవుతుందని కలెక్టర్ సూచించారు. అనంతరం పాత్రికేయబృందంతో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజులు చెల్లించలేదని కారణంతోడిగ్రీ,ఇంటర్మీడియట్ విద్యార్థులకు హాల్ టికెట్ నిరాకరించడం

ఫిర్యాదు దారులతో అర్జీలను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

తరగతులకు హాజరు కాకపోకుండా అడ్డుకోవడం వంటి చర్యలకు పాల్పడితే సంబంధిత యాజమాన్యాలపై కఠిన చర్యలుతీసుకుంటామని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ హెచ్చరించారు. ఇప్పటికే ప్రభుత్వం ద్వారా జారీ అయిన జీవో నెం. 87 లో ఫీజు చెల్లింపులపై స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయని, ప్రభుత్వం ఇప్పటికే ప్రస్తుత విద్యా సంవత్సరానికి సంబంధించిన ఆయా కళాశాలలకు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో విడుదల చేస్తుందని పాత బకాయిలు కూడా సక్రమంగా చెల్లించ బడతాయని ఉత్తర్వుల్లో స్పష్టంగా ప్రకటించినట్లు కలెక్టర్ తెలిపారు. అందువల్ల విద్యార్థులకు ఇబ్బంది పెట్టవద్దని, విద్యార్థుల చదువు ఆటంకాలు కలిగించే ఎలాంటి చర్యలు చే పట్టకూడదని కలెక్టర్ ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలకు సూచించారు. ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించ కుండా విద్యాసంస్థలు ప్రభుత్వ ఆదేశాలను అమలు చేయాలన్నారు.

నిజాయితీకి నిలువుటద్దం

- 34 ఏళ్ల సర్వీసులో ఆరోపణలకు తావులేదు
- అవినీతికి దూరంగా.. అంకితభావంతో విధులు
- వార్త ఇంటర్వ్యూలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ డీఐజీ విజయలక్ష్మి

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 25 ప్రభాతవార్త

వృత్తిలో నిబద్ధత.. నిజాయితీగా విధులు నిర్వర్తించి తోటి ఉద్యోగులకు స్ఫూర్తిగా నిలిచారు. అవినీతి, అక్రమాలకు దూరంగా ఉంటూ నిజాయితీగా పనిచేసి వచ్చిన జీతంతో సంతృప్తి చెందుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగం అంటే ప్రజలకు సేవ చేయడం.. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నపుడే జీవితం సార్థకమవుతుందని నమ్మి ఆచరించారు విజయలక్ష్మి. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ శాఖ ఉమ్మడి అనంతపురం జిల్లా డీఐజీగా తనదైన ముద్ర వేశారు. తన కార్యాలయంలో నిర్వహించే సమావేశాలకు హాజరైన అధికారులు, ఉద్యోగులకు తన సొంత డబ్బుతోనే భోజనాలు పెట్టించడం విశేషం. తన మూడు దశాబ్దాల సర్వీసులో ఒక్క అవినీతి మరక ఎరుగకుండా విధులు నిర్వర్తించుకుంటూ రావడం ఆమె నిజాయితీకి అద్దం పడుతోంది. ఆమె ప్రభాత వార్తకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలు వెల్లడించారు. ఆమె మాటల్లోనే...

డీఐజీ విజయలక్ష్మి

చదువంతా ప్రభుత్వ విద్యాసంస్థల్లోనే

మాది తెలంగాణ రాష్ట్రంహైదరాబాద్. తల్లిదండ్రులు కస్తూరి బాయి, గంగాధర్ రావు. నాన్న స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ శాఖ ఐడీ కార్యాలయంలో సూపరింటెండెంట్ (సబ్ రిజిస్ట్రార్)గా పనిచేసి పదవీ విరమణ పొంది 2020లో మరణించారు. అమ్మ గృహిణి (దాదాపు ఐదు నెలల క్రితం మరణించింది) నాన్న చాలా నిజాయితీ పరుడు. ఆయనకు వచ్చే జీతంతోనే మా ఇద్దరు సోదరులతో పాటు నన్ను సమానంగా చదివించారు. నేను పీజీ పూర్తి చేసిన తర్వాత నైట్ కాలేజ్‌లో ఎల్ఎల్‌బి పూర్తి చేశాను. అలా నా చదువంతా ప్రభుత్వ విద్యాసంస్థల్లోనే సాగింది.

నాకు ఐదు ఉద్యోగాలు వచ్చాయి

ఇంటర్మీడియట్ పూర్తి చేసిన తర్వాత ఉద్యోగాలు కోసం ప్రయత్నాలు చేశాను. అప్పుడు ఐదు శాఖల్లో ఉద్యోగానికి ఎంపికైయ్యాను. ఆ ఉద్యోగాలు వద్దని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్‌సీ) నిర్వహించే పరీక్షకు దరఖాస్తు చేశాను. పరీక్షలో ఉత్తీర్ణత సాధించాను. డిగ్రీ పూర్తి అయిన మూడు రోజులకే 1990లో నా తొలి ఉద్యోగం నాన్న పనిచేసే స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజీ కార్యాలయంలో (హైదరాబాద్) లోనే టైపిస్ట్‌గా వచ్చింది. అక్కడ నాన్న, నేను ఒకే కార్యాలయంలో కలిసి పనిచేశాం. అప్పటికే నాన్నకు ఉద్యోగులు, బయటి వ్యక్తులు ఇచ్చే మర్యాద, గౌరవం నన్ను అమితంగా ఆకట్టుకున్నాయి. నిజాయితీగా పనిచేస్తే ఇంతటి ఆదరణ ఉంటుందా అని అనుకున్నాను. అప్పుడే నిర్ణయించుకున్నా నిజాయితీగానే ఉండాలని, ఆచరించి చూపాలని.

పదోన్నతితో మరింత బాధ్యతగా

నేను ఐజీ కార్యాలయంలోనే టైపిస్టుగా ఉద్యోగంలో చేరాను. అక్కడే సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేశాను. తర్వాత సబ్ రిజిస్ట్రార్‌గా పదోన్నతి వచ్చింది. 2002లో గ్రేడ్-1 పదోన్నతి కూడా వచ్చింది. జంగంపేట సబ్ రిజిస్ట్రార్‌గా నాలుగు నెలలు పనిచేశారు. అక్కడే జిల్లా రిజిస్ట్రార్‌గా పదోన్నతి లభించింది. హైదరాబాద్‌లోనే భూ మారుతి ప్రాజెక్టు డీఆర్‌గా పనిచేశాను. ఆ తర్వాత కాకినాడ జిల్లా ఆడిట్ జిల్లా రిజిస్ట్రార్‌గా, కాకినాడ జిల్లా రిజిస్ట్రార్‌గా, ఏలూరు జిల్లా రిజిస్ట్రార్‌గా పనిచేశాను. ఆ తర్వాత డీఐజీగా పదోన్నతిపై ఒంగోలు జిల్లాకు వెళ్లాను. అటు నుంచి విజయనగరం జిల్లాకు బదిలీపై వెళ్లాను. పదోన్నతులతో నా బాధ్యత మరింత పెరిగింది. సాధారణ బదిలీల్లో భాగంగా రెండు నెలల క్రితం ఉమ్మడి అనంతపురం జిల్లాకు డీఐజీగా వచ్చాను. అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో 21 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉన్నాయి. ప్రతి కార్యాలయాన్నీ సందర్శించి... రిజిస్ట్రేషన్ సేవలను పరిశీలించాను. లోటుపాట్లను గుర్తించి సరిదిద్దుకునేలా చర్యలు తీసుకున్నా. నిబంధనలకు అనుగుణంగా సేవలందించాలని సూచనలు చేశా. అవినీతికి ఆస్కారం ఇవ్వకుండా, అక్రమాల జోలికి వెళ్లకుండా చూసుకోవాలని దిశానిర్దేశం చేశాను. రిజిస్ట్రార్ కార్యాలయాలు సగం ప్రభుత్వ భవనాల్లో నడుస్తున్నాయి. మిగతా సగం ప్రైవేటు భవనాల్లో నిర్వహిస్తున్నారు. అందులో కదిరి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవనం శిథిల దశకు చేరుకున్నట్లు గుర్తించాం. కార్యాలయాన్ని మరో భవనంలోకి మార్చాలని సబ్ రిజిస్ట్రార్‌కు ఆదేశాలు జారీ చేశాను. ఉద్యోగులు ప్రభుత్వం నిర్దేశించిన పనివేళల్లో కచ్చితంగా కార్యాలయంలో విధులు నిర్వర్తించాలి. కార్యాలయ పనుల నిమిత్తం ఎవ్వరూ తన ఇంటి వద్దకు రాకూడదని సూచిస్తున్నా. పని ఉన్నపుడు నేరుగా కార్యాలయానికి వచ్చి గానీ, పోస్టు ద్వారా గానీ కార్యాలయానికి సమాచారం పంపితే పరిశీలించి తదుపరి చర్యలు తీసుకుంటాం. నా సర్వీసు మరో ఐదేళ్లు ఉంది. చివరి వరకు నేను ఇదే పంథాలోనే విధులు నిర్వర్తించాలనుకున్నాను.

వైవాహిక జీవితం

కాకినాడలో పనిచేస్తున్న సమయంలో అక్కడి రంగరాజన్ మెడికల్ కాలేజీలో పీడీగా పనిచేస్తున్న స్పర్జన్‌రాజ్‌తో వివాహమైంది. మాకు ఒక కుమారుడు, కుమార్తె సంతానం. అమ్మాయి ఎంబీఏ, అబ్బాయి బీటెక్ చదువుతున్నారు. మా సంపాదనతోనే కుటుంబ నిర్వహణ, పిల్లల విద్యాభ్యాసం సాగుతోంది. అదనపు ఆదాయం కోసం పాకులాడను. ప్రభుత్వం ఇచ్చే జీతంతో జీవితం సాఫీగా సాగిపోతోంది. అంతకుమించి ఏమీ అవసరం లేదు. నా పిల్లలకు కూడా ఇదే విలువలు నేర్పించాను. తల్లిదండ్రులు క్రమశిక్షణతో ఉంటూ పిల్లలను అదే విధంగా పెంచి ప్రయోజకులను చేయాలి. అలా అందరూ అనుకున్నపుడే సమాజంలో గౌరవం దక్కుతుంది. ఏడాదిన్నర క్రితం భర్త అనారోగ్యంతో మృతి చెందారు. ఈ ఘటన మమ్మల్ని కలచివేసింది. ఇప్పుడిప్పుడే నేను, పిల్లలు కోలుకుంటున్నాం.

పోలీసులకు సవాల్ విసురుతున్న దొంగలు..!

- ఆలయాలు, ఇండ్లు, వ్యాపార సముదాయాల్లో కొనసాగుతున్న చోరీలు
- వరుస చోరీలు జరుగుతున్నా దొంగల అరెస్టులు, చోరీ సొమ్ము రికవరీలు నిల్
- ఉరవకొండ పట్టణం, గ్రామీణ ప్రాంతాల్లో పట్టపగలే చోరీలతో జనం బెంబేలు
- నిఘా వ్యవస్థను పటిష్టం చేసి దొంగల ఆటకట్టించాలంటున్న ప్రజలు

గతనెల 5న బూదగవి గ్రామంలో ఇంట్లో దొంగలుపడి జీవారును బద్దలు కొట్టిన దృశ్యం

ఉరవకొండ, నవంబర్ 25 ప్రభాతవార్త

దొంగలు ఉరవకొండ పోలీసులకు సవాల్ విసురుతున్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో విచ్చలవిడిగా పగలు, రాత్రి అన్న తేడా లేకుండా వరుస చోరీలకు పాల్పడుతూ జనాన్ని బెంబేలెత్తిస్తున్నారు. ఇదివరకు తాళాలు వేసిన ఇండ్లు, వ్యాపార సముదాయాల్లో రాత్రి సమయాల్లో మాత్రమే చోరీలకు పాల్పడే దొంగలు ఇప్పుడు ఏకంగా పట్టపగలే ఇండ్లు, భక్తుల రాకపోకలతో రద్దీగా ఉండే ఆలయాల్లోనూ చోరీలకు పాల్పడుతున్నారు. గడచిన రెండు నెలల్లో వరుస చోరీలు జరుగుతున్నా చోరీ ఘటనలు సీసీ కెమెరాల్లో స్పష్టంగా రికార్డు అవుతున్నా దొంగలను పట్టుకొని చోరీ సొమ్మును రికవరీ చేయడంలో పోలీసుల పురోగతి నామమాత్రంగా కూడా లేకపోగా లక్షలాది రూపాయల నగదు దోపిడీల ఘటనల్లో ఒక్క పైసా కూడా రికవరీ జరుగలేదు. వివరాల్లోకి వెళితే...

మండలంలో వరుస చోరీలతో ఇంటికి లేదా వ్యాపార సముదాయాలకు తాళాలువేసి వెళ్లాలంటేనే ప్రజలు, వ్యాపారులు భయపడాల్సి వస్తోంది. సీసీ కెమెరాల నిఘా ఉన్నా ఫలితం లేకుండా పోతోందని దొంగలు నిర్భయంగా చోరీలకు పాల్పడి అందిన కాడికి నగదు, నగలు, వస్తువులను ఎత్తుకెళుతున్నారని వాపోతున్నారు. గత నెల 4వ తేదీన తెల్లవారుజామున

ఈనెల 10న పట్టణంలోని మహదేవ్ ఫర్టిలైజర్స్ దుకాణంలో చోరీకు పాల్పడుతున్న దొంగ. (సీసీ కెమెరాలో నమోదైన దృశ్యం)

ఈనెల 20న షిరిడిసాయి బాబా ఆలయంలో చోరీకు పాల్పడుతున్న దొంగ. (సీసీ కెమెరాలో నమోదైన దృశ్యం)

ఉరవకొండ పట్టణంలోని గవిమఠం ఆవరణంలోగల రామాంజినేయులు అనే వ్యక్తికు చెందిన కిరాణి దుకాణంలో దొంగలుపడి దసరా పండుగకు దుకాణంలో సరుకులు కొనగోలుకు చీటి ఎత్తి తీసుకొచ్చి పెట్టిన 4 లక్షల రూపాయలను ఎత్తుకెళ్లారు. పక్కనే ఉన్న మరొక దుకాణం, హోటల్‌లో చోరీకు విఫలయత్నం చేశారు. 5వ తేదీన తెల్లవారుజామున మండల పరిధిలోని బూదగవి గ్రామంలోని ఆర్టీటీ కాలనీలో నివశించే కూరగాయాల మండి నైట్ వాచ్‌మెన్ కురుబ ధనుంజయ ఇంటి తాళాలు బద్దలుకొట్టి లోపలికి ప్రవేశించిన దొంగలు బీరువాను తెరిచి అందులోని 2 లక్షల రూపాయల నగదుతోపాటు 7 తులాల బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లారు. 24న మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలోని మజ్జిగ మారెప్ప అనే వ్యక్తికి చెందిన దుకాణంలో చోరీ జరిగింది. మూసివున్న దుకాణం వెనుకవైపున పైకప్పు రేకులను మెండి లోపలికి ప్రవేశించిన దొంగలు దుకాణంలోని 50వేల రూపాయల వరకు ఉన్న చిల్లర డబ్బులతోపాటు 2 తులాల బంగారు ఆభరణాలను దొంగలు ఎత్తుకెళ్లారు. ఈనెల 10 తెల్లవారుజామున పట్టణంలోని బాలాజీ సినిమా హాల్‌కు ఎదురుగా ఉన్న మహదేవ్ ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ దుకాణంలో ఆదివారం తెల్లవారుజామున చోరీ జరిగింది. దుకాణంలోని క్యాష్ బాక్సులోవున్న 70వేల రూపాయల నగదును దొంగలు అపహరించుకొని వెళ్లారు. ఈనెల 20వ తేదీన పట్టణంలోని షిరిడిసాయి బాబా ఆలయంలో పట్టపగలే భక్తుడి వేషదారణలో దొంగ ప్రవేశించి బాబా విగ్రహంవద్ద ఉంచిన బాబా పంచలోహ విగ్రహం, వెండి గిన్నెలు, గంటలను తన వెంట తెచ్చుకున్న సంచిలో వేసుకొని నిర్భయంగా అక్కడి నుండి వెళ్లిపోయారు. ఈనెల 23న మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంలో అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారికి పక్కనగల సాంబయ్య అనే రైతు ఇంటి తాళాలు బద్దలు కొట్టి లోపలికి ప్రవేశించిన దొంగలు బీరువాలోని 10 తులాల బంగారు ఆభరణాలు, 50వేల రూపాయల నగదుతో ఊడాయించారు. ఇలా ఒకదాని వెనుక మరొక చోరీ ఘటన జరుగుతూనే ఉన్నాయి. గతంలో కూడా పట్టణంలో పట్టపగలే బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద ది ్వచక్రవాహనాల్లో లక్షలాది రూపాయల నగదును ఎత్తుకెళ్లగా ఇప్పటి వరకు ఒక్క కేసులోనూ దొంగలను అరెస్టు చేసి చోరీ సొమ్మును రికవరీ చేయకపోవడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నిఘా వ్యవస్థను బలోపేతంచేసి దొంగల ఆట కట్టించి ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించాల్సి ఉంది.

02ATP25_02ATP25.qxd 25-11-2024 PM 11:15 Page 1

ప్రజలకు సత్వర సేవలు అందించండి

హిందూపురం టౌన్, నవంబర్ 25 ప్రభాతవార్త

ప్రజలతో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ బలరామిరెడ్డి

మున్సిపల్ కార్యాలయానికి వచ్చే ప్రజలకు సత్వర సేవలు అందించాలని మున్సిపల్ చైర్మన్ బలరామిరెడ్డి ఉద్యోగులకు సూచించారు సోమవారం మున్సిపల్ కార్యాలయంలో వివిధ విభాగాలను ఆయన తనిఖీ చేశారు ప్రజలకు సేవలు అందించడంలో అలసత్వం వహించకుండా వెంటనే పరిష్కరించాలని తెలిపారు అదేవిధంగా మున్సిపల్ కార్యాలయంలో పన్నులు చెల్లించడానికి వచ్చిన ప్రజలను ఆయన మాట్లాడారు కార్యాలయంలో ఎటువంటి ఇబ్బందులు ఉన్న నన్ను సంప్రదించవచ్చని తెలిపారు ప్రతిరోజు మున్సిపల్ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు

కర్ణాటక మద్యం స్వాధీనం

స్వాధీనం చేసుకున్న మద్యం చూపుతున్న సిఐ, సిబ్బంది

హిందూపురం, నవంబర్ 25 ప్రభాతవార్త

హిందూపురం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో దాడులు నిర్వహించి ఎక్సైజ్ పోలీసులు నలుగురు ముద్దాయిలను అరెస్టు చేసి వారి వద్ద నుండి 176 కర్ణాటక మద్యం పాకెట్లు ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ లక్ష్మీ దుర్గయ్య తెలిపారు అదేవిధంగా హిందూపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు మద్యం దుకాణాలను తనిఖీ చేసి ఎమ్మార్పీ ధరలకే మద్యం విక్రయించాలని అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు అదేవిధంగా బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేస్తే లైసెన్సు రద్దు చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్సైలు పృథ్వీరాజ్ ఫరూక్ హెడ్ కానిస్టేబుల్లు నరసింహ రమణ సతీష్ వెంకటేశ్వర్లు ఆంజనేయులు సురేష్ సుధాకర్ శివ కుమార్ రవీంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు

వైభవంగా లక్ష దీపోత్సవం

దీపాలు వెలిగిస్తున్న మహిళలు

హిందూపురం టౌన్, నవంబర్ 25 ప్రభాతవార్త

పట్టణంలోని త్యాగరాజనగర్ లో వెలసిన శ్రీ ఉమా నర్మదే శ్వర శివాలయంలో సోమవారం కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా సాయంత్రం వైభవంగా లక్షద్వీపోత్సవం కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా స్వామివారిని వివిధ పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు అనంతరం మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆలయ ఆవరణలో జరిగిన లక్షద్వీపోత్సవ కార్యక్రమంలో పాల్గొని దీపాలు వెలిగించారు ఈ సందర్భంగా భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు తీర్థప్రసాదాలను అందజేశారు అదేవిధంగా పట్టణంలోని పలు శివాలయాల్లో కార్తీకమాసం చివరి సోమవారం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

ఉన్నత శిఖరాలు అధిరోహించేందుకు ఎన్‌సీసీ దోహదం..!

శ్రద్ధ ఇంటలెక్చువల్ స్కూల్ చైర్మన్ రాధాకృష్ణ.

ఎన్‌సిసి డే సందర్భంగా ర్యాలీ

మడకశిర టౌన్, నవంబర్ 25, ప్రభాతవార్త

ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు ఎన్‌సీసీ దోహద పడుతుందని హెడ్ కానిస్టేబుల్ సుందరం తెలిపారు. శ్రద్ధ ఇంటలెక్చువల్ స్కూల్ చైర్మన్ న్యాయవాది రాధాకృష్ణ ఆదేశాల మేరకు సోమవారం పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో శ్రద్ధ ఇంటలెక్చువల్ స్కూల్ విద్యార్థులు ఎన్ సిసి డే సందర్భంగా ఏర్పాటు చేసిన ఎన్‌సీసీ దినోత్సవంలో స్థానిక పోలీస్ స్టేషన్ నుండి వాల్మీకి సర్కిల్ వరకు విద్యార్థిని ఖివిద్యార్థులు ర్యాలీ నిర్వహించారు . అనంతరం వాల్మీకి సర్కిల్లో ప్రజలకు ఎన్ సి సి విద్యార్థులు అవగాహన కల్పిస్తూ కొన్ని కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ సుందరం మాట్లాడుతూ: ఎన్ సీసీ క్రమశిక్షణకు మారుపేరని ఆయన తెలిపారు. ఎన్‌సీసీతో సేవాభావం పెరుగుతుంద న్నారు. శ్రద్ధ కళాశాల ప్రిన్సిపాల్ కాంత్‌రాజ్, ఎన్‌సిసి టీచర్ చిరంజీవిలు మాట్లాడుతూ ఇదే శ్రద్ధ ఇంటలెక్చువల్ స్కూల్ విద్యార్థులు ఎన్ సిసి డే సందర్భంగా విద్యను అభ్యసించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సచిన్ . పద్మ రాజ్ . శ్రీనివాస్ ఖి దేవరాజ్ నాయక్ .మల్లికార్జున ఖి సురేందర్ రెడ్డి . కీర్తి . మెలిన్ . ఎన్ సిసి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు ఆర్డిటి ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్త్రీ హింస నిర్మూలన దినోత్సవం

అంతర్జాతీయ స్త్రీ హింస నిర్మూలన దినోత్సవం

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డిటి అధికారులు

అగళి, నవంబర్ 25 ప్రభాతవార్త

అగళి ఉన్నత పాఠశాల ఆవరణంలో ఉన్న ఆర్డిటి భవనంలో అంతర్జాతీయ స్త్రీ హింస నిర్మూలన దినోత్సవం నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి అధిక సంఖ్యలో మహిళలు ఈ సమావేశానికి హాజరయ్యారు. సమాజంలో స్త్రీ హింస పెరగకుండా నిరోధించడానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ఎలాంటి అవగాహన సదస్సులు నిర్వహజంచాలి వంటి వాటిపై సమావేశంలో వక్తలు ప్రసంగించారు. సాంకేతికత పెరుగుతున్న ఈరోజుల్లో స్త్రీలపై వివక్ష చూపడం, స్త్రీలను హింసించడం తగదని మనమంతా కలసి కట్టుగా ఉండి స్త్రీలపై ఎలాంటి హింసకు తావు లేకుండా ఉండే విధంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఆర్డిటి అధికారులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిటి ఏటిఎల్, ఆర్డిటి సిఓ ఈఓఆర్డి పద్మ, ప్రధానోపాధ్యాయులు వరద రాజులు తదితరులు ఉన్నారు.

కార్తిక పౌర్ణమి రోజు ఘనంగా శివ పూజలు

శంకరేశ్వర స్వామిని అలంకరించిన దృశ్యం, కార్తిక దీపాలను వెలిగిస్తున్న మహిళలు

అగళి, నవంబర్ 25 ప్రభాతవార్త

చివరి కార్తిక సోమవారం పురస్కరించుకుని భక్తులు శంకరేశ్వర స్వామి దేవాలయంలో భక్తులు విశేషంగా పూజలు నిర్వహించారు. వేకువ జామునుంచే స్వామికి అభిషేకాలను చేశారు. ఉదయం నుంచి రాత్రి వరకు స్వామికి కార్తిక దీపాలను వెలిగించారు. కార్తిక సోమవారం రోజు కార్తిక దీపాలను వెలిగిస్తే, సంవత్సరంలో వచ్చే పుణ్యం కార్తిక మాసంలో వస్తుందని భక్తుల విశ్వాసం. ప్రత్యేకంగా ఆలయంలో దీపాలను వెలిగించారు. లింగాయత్ వంశస్తులు చివరి సోమవారం రోజు శంకరేశ్వర స్వామి ఆలయంలో దీపాలను వెలిగించి భక్తులకు ప్రసాదాన్ని వితరణ చేశారు. మధూడి వీరభద్రస్వామి ఆలయం, కొమరేపల్లి భీమలింగేశ్వరస్వామి ఆలయంలో కార్తిక దీపాలను వెలిగించారు. ఈ కార్తిక దీపాలను వెలిగించడంలో విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఇంటింటా సభ్యత్వం..ఉరంతా తెలుగుదేశం

సభ్యత్వ నమోదు కార్యక్రమాల్లో టిడిపి నేతలు

గోరంట్ల, నవంబర్ 25 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ పాలసముద్రం గ్రామ పంచాయతీలోని మిషన్‌తాండా, పిపితాండా, కాటేపల్లి ప్రాంతాల్లో జోరుగా సభ్యత్వ నమోదును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాల్మీకి బోయ సాధికారిత సమితి మెంబర్ బెల్లాలచెరువు చంద్ర, మనోహర్ (క్లస్టర్ ఇన్‌చార్జ్), వెట్టి, మల్లి, లక్ష్మినారాయణ, బెల్లాలచెరువు అంజి, కాటేపల్లి అంజి, పరమేష్‌నాయక్, శ్రీనివాస్‌నాయక్, శంకర్‌నాయక్, బాబునాయక్, రమేష్‌నాయక్, రంజిత్‌నాయక్, గంగాధర్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

అభిమాననేతకు అభినందనలు తెలిపిన తెలుగుతమ్ముళ్లు

శుభాకాంక్షలు తెలియచేస్తున్న టిడిపి నాయకులు

గోరంట్ల, నవంబర్ 25 ప్రభాతవార్త

మాజీ మంత్రి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు నిమ్మల కిష్టప్ప జన్మదినాన్ని పురస్కరించుకుని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని నిమ్మల కిష్టప్ప నివాసంలో సోమవారం మాజీ మండల కో ఆప్షన్ మెంబర్, డీలర్ అజంతుల్లా, గిరిధర్‌గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు గాజులవాండ్లపల్లి వేణుగోపాల్, ఆనంద్, మాజీ సాగునీటి సంఘం అధ్యక్షులు పసుపులేటి శ్రీనివాసులు, టవాలు నరసింహులు, తదితరులు ఆయనను శాలువాలు, పూలమాలలతో సన్మానించి కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలియచేశారు.

ఐపిపిబి ఖాతా చేయండి ధీమాగా ఉండండి

తాడిమర్రి, నవంబర్ 25 ప్రభాతవార్త

పోస్టల్ శాఖ ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

కేంద్ర ప్రభుత్వం ఆధీనంలోని పోస్టల్ డిపార్ట్‌మెంట్ వారు నిర్వహిస్తున్న పోస్టల్ పేమెంట్ బ్యాంక్ ఖాతాలను ప్రారంభించుకుని తద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాలకు అనుకూలంగా ఉంటుం దని పోస్టుమాస్టర్ ఛాంద్‌బాషా తెలిపారు. హిందూపురం పిఎస్ (పోస్టల్ సూపరింటెండెంట్) ఆదేశాల మేరకు తాడిమర్రి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ లక్ష్మినారాయణ, వేణు, కుళ్లాయప్ప, మరువపల్లి రామ్మో హన్‌రెడ్డి, ఆకు ్లలప్ప, పకీరప్ప, బాలోబులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రెస్‌క్లబ్ నిర్మాణానికి భూమిపూజ

ప్రెస్‌క్లబ్ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న దృశ్యం

లేపాక్షి, నవంబర్ 25 ప్రభాతవార్త

మండల కేంద్రమైన లేపాక్షిలో పాత్రికేయుల ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ప్రెస్‌క్లబ్ నిర్మాణానికి సోమవారం భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమానికి మండలంలోని పలువురు నాయకులు హాజరయ్యారు. ప్రెస్‌క్లబ్ నిర్మాణం పనులు సోమవారం అర్చకులు శ్రీనివాస్‌కుమార్ వేదమంత్రాల నడుమ ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ జయప్ప, వైసిపి కన్వీనర్ నారాయణస్వామి, సర్పంచు ఆదినారాయణ, జెడ్‌పిటిసి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసి అంజనరెడ్డి, మాజీ ఎంపిపి ఆనంద్‌కుమార్, నాయకులు చలపతి, రామాంజనమ్మ, సద్రుద్దీన్‌ఖాన్, అధిక సంఖ్యలో మండల స్థాయి నాయకులు, సర్పంచులు, ఎంపిటిసిలు, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ప్రెస్‌క్లబ్ నిర్మాణానికి వైసిపి మండల కన్వీనర్ నారాయణస్వామి 50 వేల రూపాయలను కమిటీ సభ్యులకు అందచేశారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

- ప్రజలు సహకరించాలని ఏఇ విన్నపం

అమరాపురం, నవంబర్ 25 ప్రభాతవార్త

అమరాపురం సబ్‌స్టేషన్ పరిధిలో మంగళవారం విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా విద్యుత్ సప్లై నిలిపివేస్తామని ఏఇ సిద్ధేశ్వర తెలిపారు. కావునా హలుకూరు. మద్దనకుంట, అమరాపురం పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో ఉదయం 9 నుండి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఇందుకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పై వివిధ సేవా సంస్థలు తో సమీక్ష

సమావేశంలో మాట్లాడుతున్న డిఎంహెచ్వో

సత్యసాయి జిల్లా వైద్యము నవంబర్ 25 ప్రభాతవార్త:

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పై సోమవారం సత్య సాయి జిల్లాలోని అన్ని స్వచ్ఛంద సేవా సంస్థలు, ప్రభుత్వ సేవ సంస్థలు అందరితో ఉన్నతస్థాయి సమావేశాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్.మంజువాణి నిర్వహించారు. ఇందులో భాగంగా హైరిస్కు గ్రూపు వారికి, హెచ్ఐవి బాధితులకు ప్రత్యేకమైన కార్యక్రమాన్ని రంగోలి ముగ్గుల పోటీలను నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లోని ప్రజలు ఈ కార్యక్రమం లో పాల్గొని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ముగ్గుల ప్రదర్శనను ఏర్పాటు చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ముగ్గుల పోటీలను తిలకించి అందులో విజేతలను ప్రకటించారు. విజేతలకు ప్రపంచ ఎయిడ్స్ దినమున బహుమతి ప్రధానం చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ప్రపంచ ఎయిడ్స్ దినాన్ని పురస్కరించుకొని జిల్లాలోని లైన్ డిపార్ట్మెంట్స్ ఎన్జీవోలతో సమావేశం ఏర్పాటు చేసుకుని, డిసెంబర్ 1న జరగబోయే వరల్డ్ ఎయిడ్స్ డే నీ ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరవుతారని ఈ సంవత్సరం యొక్క టీం హక్కుల మార్గాన్ని అనుసరించాలని " నా ఆరోగ్యం నా హక్కు" అనే నినాదం ద్వారా ముందుకు వెళ్లాలని సూచించారు. జిల్లా ఎయిడ్స్ టీబీ ఆఫీసర్ డాక్టర్ .తిప్పయ్య మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ నివారణలో ప్రతి ఒక్కరు కలిసి పని చేయాలని కోరారు. క్లస్టర్ ప్రోగ్రాం అధికారి భాస్కర్ మాట్లాడుతూ రాబోయే వరల్డ్ ఎయిడ్స్ డే క్యాండిలైట్ డే, కమ్యూనిటీ ఫీస్ట్, కళాశాలలో సాంస్కృతిక కార్యక్రమాలపై పోటీ, ఐఈసీ కార్యక్రమాల్ని 15 రోజులు పాటు నిర్వహిస్తామని వివరించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ గాయత్రి, టీబీ యూనిట్ నుండి నాగేంద్ర, స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులైన జనజాగృతి సంస్థ పిడి పి.బలరాం, పీయు పిఎంస్, ఆంజనేయులు,ఎల్. డబ్లు.స్ డీ.ఆర్.పి,విహాన్ స్టాఫ్, వీ. హె.ఎస్ ఇతర సంస్థల వారు పాల్గొన్నారు.

బీసీ కులగనచేపట్టి రిజర్వేషన్లను అమలు చేయండి

కలెక్టర్కు వినతిపత్రం ఇస్తున్న బీసీ నాయకులు

పుట్టపర్తి టౌన్ నవంబర్ 25 ప్రభాతవార్త

బీసీల కులగనన చేపట్టి బీసీ కులాలకు ఉన్నటువంటి 33 రిజర్వేషన్లు అమలు చేయాలని బిసి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం బీసీ నాయకులు ర్యాలీగా కలెక్టరేట్ వద్దకు చేరుకొని అక్కడ తమకు న్యాయం చేయాలని, బీసీల కులగనన ప్రభుత్వం వెంటనే చేపట్టాలని నినాదాలు ఇచ్చారు. ఈ సందర్భంగా బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు నామాల శంకర్, గౌరవాధ్యక్షుడు సామకోటి ఆదినారాయణ మాట్లాడుతూ కులగనన జరిగితే బీసీలకు రావాల్సిన హక్కులు 33 రిజర్వేషన్లు అమలతో పాటు రాజకీయ భరోసా కలుగుతుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు బీసీలకు రక్షణ చట్టం చేస్తామని హామీ ఇచ్చారని, అదేవిధంగా కులగణణ చేపట్టి బీసీలకు రావాల్సిన హక్కులు, రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. అనంతరం కలెక్టరు టీఎస్ చేతన్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండి వెంకటేశు, రవి, తిరుపాలు, జంగం కొండయ్య, నాగేంద్ర, మల్లప్ప, సదాశివ తదితరులు పాల్గొన్నారు.

సుంకు చంద్రశేఖర్ గుప్తాకు డాక్టరేట్

డాక్టరేట్ అందుకుంటున్న చంద్రశేఖర్ గుప్తా

పుట్టపర్తి టౌన్ నవంబర్ 25 ప్రభాతవార్త

వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేషన్ ఉపాధ్యక్షుడు పుట్టపర్తి నివాసి శుంకు చంద్రశేఖర్ గుప్తాకు డాక్టర్ రేట్ దక్కింది. సోమవారం ఈ విషయాన్ని ఆయన విలేకరులకు వివరించారు. తాను 20 సంవత్సరాలుగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో చేసిన సేవలను గుర్తించి ఆదివారం న్యూఢిల్లీలో తీన్ మూర్తి భవన్ నెహ్రూ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన ఫంక్షన్ హాల్ లో వరల్డ్ కల్చర్ అండ్ ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ కమిషన్ న్యూఢిల్లీ వారిచే డాక్టర్ రేట్ పొందడం ఆనందంగా ఉందన్నారు. డాక్టరేట్ పొందడం వల్ల తనకు మరింత బాధ్యత పెరిగిందని భావిస్తున్నాను అన్నారు. వాసవి క్లబ్ బాధ్యత అప్పగించిన తప్పకుండా పనిచేస్తానన్నారు. డాక్టరేట్ ఇచ్చిన సంస్థ కు సభ్యులకు కృతజ్ఞత తెలుపుకుంటున్నానన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటే ఒక వజ్రాయుధం

ఓటర్ నమోదు పై అవగాహన కల్పిస్తున్న తాసిల్దార్ నీలకంఠారెడ్డి. అధ్యాపక బృందం

కొత్తచెరువు నవంబర్ 25. ప్రభాతవార్త.

ప్రజాస్వామ్యంలో సామాజిక బాధ్యత కలిగిన యువతి యువకులు తమ ఓటును హక్కును వజ్రాయుధం గా ఉపయోగించుకొని మంచి పరిపాలన అందించే ప్రభుత్వాలను ఎన్నుకోవడంలో యువత కీలకం కాబట్టి ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా వ్యవహరించి ఓటు నమోదు చేసుకోవాలని విద్యార్థులకు తాసిల్దార్ నీలకంఠారెడ్డి సూచించారు 2025 జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు పూర్తి అయ్యే ప్రతి ఒక్కరు ఓటర్ నమోదు చేసుకోవడానికి అర్హులేనని తాసిల్దార్ నీలకంఠారెడ్డి పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్ గా నమోదు చేసుకోండి ముందుగా కొత్తచెరువు మండలం కేంద్రంలో శ్రీ సత్య సాయి జిల్లా జూనియర్ కళాశాల విద్యార్థుల చేత కళాశాల నుంచి నెహ్రూ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి సర్కిల్ నందు మానవహారం ఏర్పాటు చేసి ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు యొక్క ఉపయోగం గురించి విద్యార్థిని విద్యార్థులకు తహసిల్దార్ అవగాహన కల్పించారు ఓటర్ నమోదు చేసుకునే వారు తమ పరిధిలో ఉన్న పోలింగ్ కేంద్రాల పరిధిలో ఉన్న (బి ఎల్ ఓ లు) పోలింగ్ బూత్ స్థాయి అధికారులు ను సంప్రదించి ఆన్లైన్ లో కానీ ఆఫ్లైన్లో కానీ నమోదు చేసుకోండి అన్నారు ముఖ్యంగా ఫారం 6 నూతన ఓటర్ నమోదు ఫారం 7 ఓటర్ల తొలగింపు ఫారం 8 సవరణ/మార్పు ప్రజలు వీటిని ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపకులు ప్రిన్సిపాల్ తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది వీఆర్వోలు బి ఎల్ ఓ లు పోలీస్ అధికారులు విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

లక్ష్మిచెన్నకేశవస్వామి ఆలయంలకు గంట విరాళం

మంత్రోచ్చారణల నడుమ గంటను ఏర్పాటు చేస్తున్న దృశ్యం

ధర్మవరం రూరల్, నవంబర్ 25 ప్రభాతవార్త

పట్టణంలోని బ్రహ్మణ వీధిలో గల శ్రీ లక్ష్మిచెన్నకేశవస్వామి అతిపురాతనమైన దేవాలయంకు నైవేద్య గంటను పట్టణంలోని దుర్గా నగర్‌కు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపార కుంచపు వడ్డే లక్ష్మి ప్రసాద్, భార్య లక్ష్మికాంతమ్మ భక్తితో నైవేద్య గంటను ఆలయ ఈఓ వెంకటేషులకు సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ మాట్లాడుతూ.. ఆలయ గంట 221 కేజీలు బరువు కలదని, దీని విలువ 5,50,000 కలదని తెలిపారు. తొలుత అర్చకులు కోనేరాచార్యులు మకరందబాబు, భానుప్రకాష్, చక్రధర్, మారుతి వేద మంత్రాలు మంగళ వాయిద్యాల నడుమ దాతల దంపతులచే ప్రత్యేక పూజలతోపాటు హోమాలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. దాతలు మాట్లాడుతూ.. అతి పురాతనమైన దేవాలయంనకు తన కుటుంబం తరపున ఈ నైవేద్య గంటను సమర్పించడం నాకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓతోపాటు మాజీ ఆలయ చైర్మన్ దాశెట్టి సుబ్రహ్మణ్యం, అన్నమయ్య సేవా మండలి అధ్యక్షులు పోరాళ్ల పుల్లయ్య వారి శిష్య బృందం, ఆలయ సిబ్బంది, భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మొక్కలను నాటి సంరక్షించాలి

- ఏపిఓ అనిల్‌కుమార్‌రెడ్డి

ధర్మవరం రూరల్, నవంబర్ 25 ప్రభాతవార్త

మొక్కలను నాటుతున్న దృశ్యం

ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటి సంరక్షణ బాధ్యతలను తీసుకోవాలని ఏపిఓ అనిల్‌కుమార్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండల పరిధిలోని నిమ్మలకుంట గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ఉపాధి హామీ పథకం ద్వారా ఇన్స్టిట్యూట్ ప్లాంటేషన్ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. పాఠశాల ఆవరణంలో పిచ్చి మొక్కలను గ్రామస్తుల సహకారంతో తొలగించి మొక్కలను నాటి సంరక్షణ చేయుట కోసం ఉపాధి హామీ కింద రూ.1,20,000 ఖర్చు చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా అంబుష్ మెన్ శివారెడ్డి మొక్కలను నాటే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్‌మాస్టర్ వేణుగోపాల్, టిఎ.చంద్రకళ, పంచాయితీ కార్య దర్శి జయంత్‌రెడ్డి,చంద్రశేఖర్, గ్రామ నాయకులు, ప్రజలు కూలీలు పాల్గొన్నారు.

నసనకోటలో టిడిపి సభ్యత్వ నమోదు

టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నేతలు

రామగిరి, నవంబర్ 25 ప్రభాతవార్త

రామగిరి మండలం నసనకోటలో టిడిపి నేతలు సభ్యత్వం తీసుకోవడం వల్ల కలిగే లాభాలను వివరించారు. సభ్యత్వం ద్వారా మీకు సమాజంలో ఆర్థిక సామాజిక హక్కుల పరిరక్షణతోపాటు ప్రమాద భీమా 5 లక్షల వరకు రావడమే కాకుండా పలు ప్రోత్సాహాలు లబిస్థాయని గ్రామ కమిటీ అధ్యక్షులు లింగన్న, మండల తెలుగు యువత అధ్యక్షులు లింగా శ్రీధర్‌నాయుడు, నసనకోట ఎంపిటిసి టి.శ్రీనివాసులులు సూచించారు. ఈ సందర్భంగా సోమవారం దాదాపు 66 మందిచే సభ్యత్వ నమోదు చేయించారు. ఈ కార్యక్రమంలో దళిత సైన్యం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎపి, ముత్యాలు, శంకరప , ఫీల్డ్ అసిస్టెంట్, కెబి.రామాంజి, టి.శ్రీనివాసులు, స్టోర్ డీలర్, కురుబ ముత్యాలప్ప, దూదేకుల బాబు, పిఆర్ కొట్టాల గోపాల్ టైలర్ ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

బసంపల్లిలో ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామ్

చెన్నేకొత్తపల్లి, నవంబర్ 25 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఎన్ఎస్ గేట్ పిహెచ్సి వైద్య సిబ్బంది, బసంపల్లి గ్రామంలో సోమవారం డాక్టర్ ప్రశాంత్ కుమార్ ఆధ్వ ర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు, షుగర్, బిపి, వైద్యపరీక్షలు చేయడం జరిగినది. అలాగే గర్భవతులకు పరీక్షలు చేసి అందరికీ మందులు పంపిణీ చేయడం జరిగిందని మంచానికి పరిమితం అయినా, వ్యాధిగ్రస్తులకు, వారి ఇంటి దగ్గర పరీక్షలు చేసి వారికి తగిన మందులను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ గర్భిణీ స్త్రీలకు పలు సూచనలు సలహాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

బుక్కపట్నంలో టిడిపి జోరుగా సభ్యత్వాలు

టిడిపి సభ్యత్వం నమోదు చేస్తున్న దృశ్యం

బుక్కపట్నం, నవంబర్ 25 ప్రభాతవార్త

మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కన్వీనర్ మల్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మరియు నాయకులు కలిసికట్టుగా సభ్యత్వాలు చేయాలని బైపాస్ రోడ్డులో ఈరోజు చేయడం జరిగింది. అదేవిధంగా ప్రతి ఒక్కరూ సభ్యత్వం చేసుకుంటే ఈ వంద రూపాయలు సభ్యత్వం తీసుకుంటే 5 లక్షల రూపాయలు ప్రమాద బీమాతో పాటు అన్ని రకాలుగా సభ్యత్వం తీసుకున్న వారికి సీనియారిటీ ప్రకారము రాబోయే రోజుల్లో పదవులు కూడా వచ్చే అవకాశం ఉందని ప్రతి ఒక్కరూ సభ్యత్వాలు చేసుకోవాలని కోరడమైనది సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ తెలియజేశారు. ఈ కార్య

సిపిఎం పార్టీ నుంచి సిపిఐలో చేరిన అభ్యుదయ కాలనీ వాసులు

- కాలనీపై దృష్టి సారిస్తాం సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్

అనంతపురం, నవంబర్ 25 ప్రభాతవార్త బ్యూరో

అభ్యుదయ కాలనీ సమస్యలపై దృష్టి సారిస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ పేర్కొన్నారు. నీలం రాజశేఖర్‌రెడ్డి భవనం సిపిఐ జిల్లా కార్యాలయంలో గురువారం సిపిఎం అభ్యుదయ కాలనీ వాసులు 100 కుటుంబ సభ్యులు సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో భారత్‌కమ్యునిస్టు పార్టీలో చేశారు. ఈ సందర్భంగా వారికి సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సమావేశంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి రమణ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి, నగర కార్యదర్శి శ్రీరాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేద ప్రజలు, కష్టజీవులు, కర్షకులు, కార్మికులు పార్టీ సిపిఐ అని, సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన ఎర్రజెండా పార్టీకి ఎదురులేదని, మరో వందేళ్లైనా చెక్కు చెదరకుండా అజేయంగా నిలుస్తుందని, నిరంతరం సమర శీల పోరాటాలు సాగిస్తున్న సిపిఐ ఒక ప్రాంతానికో, ఒక వర్గానికో పరిమి తమైన పార్టీ కాదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు లింగమయ్య, సహాయ కార్యదర్శిలు రమణయ్య, అలిపిర, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సంతోష్ కుమార్, ఇన్పఫ్ నగర అధ్యక్షులు చాంద్‌బాషా, నగర కార్యవర్గ సభ్యులు మున్నా, నవ యుగ శాఖ కాలనీ రాజు, నాగప్ప, అభ్యుదయ కాలనీ శాఖ కార్యదర్శి లక్ష్మినారాయ ణ, నాగభూషణ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

కండువా వేసి సిపిఐ పార్టీలోకి ఆహ్వానిస్తున్న సి.జాఫర్

ఇళ్ల పట్టాలను మంజూరు చేసి గృహాలను నిర్మించాలి

- తహశీల్దార్ శ్రీదరమూర్తిని కోరిన వర్కింగ్ జర్నలిస్టులు

పామిడి, నవంబర్ 25 ప్రభాతవార్త

పామిడిలో విధులు నిర్వహిస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇళ్ల పట్టాలను మంజూరు చేసి గృహాలను నిర్మించాలని వర్కింగ్ జర్నలిస్టులు ప్రభుత్వాన్ని కోరారు. తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం తహశీల్దార్ శ్రీదరమూర్తిని కలిసిన వర్కింగ్ జర్నలిస్టులు వినతిపత్రాన్ని అందజేశారు. ప్రజా శ్రేయస్సు కోసం నింతరం కృషి చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు ప్రభు త్వానికి ప్రజలకు మధ్య వారధిగా సమాజంలో ఫోర్త్‌ఎ స్టేట్‌గా పిలవబడు తున్నారని తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టులందరూ నిరుపేద టుంబాలకు చెందిన వారేనని వారి సంక్షేమానికి ప్రభుత్వం పాటుపడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వర్కింగ్ జర్నలిస్తులకు ఇళ్ల పట్టాలను మంజూరు చేసి గృహాలను నిర్మించాలని, అర్హులైన వారందరికీ భూ పంపిణీ కార్యక్రమంలో ప్రధాన్యత కల్పించి భూములను పంపిణీ చేయాలని తెలియజేశారు. స్పందించిన తహశీల్దార్ శ్రీదరమూర్తి పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్టులు గద్దల మల్లికార్జున, సుబ్బన్న, బీమాచౌదరి, రాచేపల్లి శ్రీనివాసులు పూంజా మురళీ కృష్ణ, రఫీ, శివప్రసాద్, రమణారెడ్డి, వాల్మీకి గోపాల్, సూర్యనారాయణ, రాము తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దారు శ్రీధరమూర్తికి వినతిపత్రాన్ని అందజేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు

శ్రీ చైతన్యలో సేఫ్ ఇండియా ప్రోగ్రాం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 25 ప్రభాతవార్త

స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీలోగల శ్రీ చైతన్య బాలికల రెసిడెన్షియల్ స్కూల్‌లో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రామ్‌లో భాగంగా సేఫ్ ఇండియా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏజిఎం సుబ్బారెడ్డి పచ్చజెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. చిన్నారులు ప్లకార్డులతో కాలనీ వీధులలో నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఏజిఎం సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. నియమాలను పాటించు కుటుంబ బాధ్యత కొనసాగించు అంటూ నేటి కాలంలో నిరంతరం ఎ క్కడో ఒక చోట ప్రమాదా లు జరుగుతూనే ఉంటాయని, సరైన ట్రాఫిక్ నియమ నిబంధనలు, రోడ్ సేఫ్టీ విధానాలు పాటించకపోవడం ఇందుకు మూల కారణమని ప్రయాణాలు చేసేటప్పుడు సరైనట్రాఫిక్ నియ మాలు పాటిస్తూ హెల్మెట్, సీట్ బెల్ట్ మొదలైన రక్షణ పరికరాలను ఉపయోగించి ప్రాణహాని కలగకుండా కాపాడుకో వచ్చని తెలియజేశారు. ఇటీవల కాలంలో ముఖ్యంగా యువత తన ప్రాణా లు లెక్క చేయకుండా రాష్‌డ్రై వింగ్ వల్ల ప్రాణాలు కోల్పో తున్నారు. తల్లిదండ్రులకు కడు పుకోతను మిగిలిస్తున్నార న్నారు. కావున ప్రతి ఒక్కరూ రోడ్డు నియమాలను పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సమీనా ఖాన్, వైస్ ప్రిన్సిపాల్ షమీన, అకాడమిక్ కోఆర్డినేటర్ రాధాకృష్ణ, డీన్ సత్యనారాయణ, చంద్రమోహన్, ఉపాధ్యా బృందం పాల్గొన్నారు.

ఏజిఎం సుబ్బారెడ్డి, ప్లకార్డులతో విద్యార్థులు

3న రేణుకా యల్లమ్మ సొసైటీ ఎన్నికలు

అనంతపురం కల్చరల్, నవంబర్ 25 ప్రభాతవార్త

రేణుకా యల్లమ్మ సోషల్ అండ్ ఎడ్యుకేషనల్ సొసైటీకి సంబంధించి అధ్యక్ష పదవికి డిసెంబర్ 3వ తేదిన 3న ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు ఎన్నికల నిర్వాహకులు అధికారులు డాక్టర్ శంకర్ గౌడ్, హరిబాబు, కుళ్లాయిస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రత్యక్షంగా పాల్గొనలేని ఉద్యోగస్తులు తమ ఓటును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వేయవచ్చన్నారు. డిసెంబర్ 2వ తేది సోమవారం సాయ ంత్రం 5 గంటలలోపు ప్రత్యక్షంగా కానీ, పోస్టు ద్వారా కానీ వినియోగిం చుకోవచ్చన్నారు. చిరునామా శ్రీ రేణుకా యల్లమ్మ సోషల్ అండ్ ఎడ్యుకేషన ల్ సొసైటీ, ఈడిగ భవనం, రాయల్ నగర్, అనంతపురంకు పంపాలన్నారు. ఆ తర్వాత వచ్చిన బ్యాలెట్‌ను స్వీకరించబడవన్నారు. ప్రతి ఒక్కరు తమ ఆధార్ కార్డు గుర్తింపుతో మాత్రమే ఓటు వేయడానికి అర్హులన్నారు. పోటీ చేసే అభ్యర్థులు తమ నామినేషన్‌ను ఈ నెల 27వ తేది బుధవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటలోపు వేయాలన్నారు. పోటీ చేయడానికి సొసైటీ మెంబర్లు మాత్రమే అర్హులన్నారు. తమ నామినేషన్ ఉపసంహరణ 28వ తేది మధ్యాహ్నం 1 గంటలోపు తెలియజేయాలన్నారు. ఎన్నికల లెక్కింపు 3వ తేది మధ్యాహ్నం 3 గంటల తర్వాత చేపట్టిన ఫలితాలు వెంటనే ప్రకటిస్తామన్నారు. ఎన్నికల్లో పాల్గొనే రేణుకా యల్లమ్మ సంఘ సభ్యులందరికీ మధ్యాహ్నం భోజన వసతి కూడా కల్పించినట్లు తెలిపారు.

అహుడా చైర్మన్ టిసి.వరుణ్‌కు శుభాకాంక్షలు తెలిపిన పల్లె రఘునాథరెడ్డి

అనంతపురం, నవంబర్ 25 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురంలోని అహుడా కార్యాలయంలో ఇటీవల అహుడా చైర్మన్‌గా నియమితు లైన జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. ఈ సందర్భంగా తన ఛాంబర్‌లో ప్రమాణ స్వీకారం చేసి చైర్మన్‌గా బాధ్యతలు తీసుకున్న టిసి.వరుణ్‌కు మాజీ మంత్రి పల్లె రఘు నాథరెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పల్లె రఘునా థరెడ్డి మాట్లాడుతూ.. చిన్న వయస్సులో టిసి వరున్ పడిన కష్టానికి తగిన ఫలితమే ఈ అహుడా పదవి వచ్చిందన్నారు. జనసేన పార్టీకి, కూటమి పార్టీల అభ్యర్థుల విజయానికి టిసి వరుణ్ ఎనలేని కృషి చేశారన్నారు. కూటమి ప్రభుత్వం వరుణ్‌ను గుర్తించి నామినేటెడ్ పదవి అప్పగించింది. చిన్న వయ స్సులో ఈ పదవికి వన్నె తెస్తారని ఆశిస్తున్నా అన్నారు. మాజీ మంత్రి పల్లెతోపాటు జనసేన నాయకులు పత్తి చంద్రశేఖర్, అబ్దుల్లా, పూల శివ, మేకల ఈశ్వర్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

అహుడా చైర్మన్ ప్రమాణ స్వీకారో త్సవంలో మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

ప్రజా సమస్యల పరిష్కర కార్యక్రమానికి పలు శాఖల అధికారులు డుమ్మా.

ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న తహశీల్దార్లు.

అనంతపురం రూరల్, నవంబర్25ప్రభాతవార్త:

అనంత రూరల్,అర్బన్ మండలాల తహశీల్దార్ కార్యాల యాల్లో నిర్వహించిన మండల ప్రజా సమస్యల పరిష్కర వేదిక కార్యక్రమాని తహశీల్దార్లు హరి కుమార్,మోహన్‌కుమార్ నిర్వహించగా ఈ కార్యక్రమాని కి పలు శాఖల అధికారులు డు మ్మా కోటారు.రెండు కార్యాల యాల్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కర వేదికకు కేవలం ఏనిమిది శాఖల అధికారులు హజరై య్యారు. మిగతాశాఖలైన విద్యుత్‌శాఖ మండల అధికారులు గైర్హాజరు అయ్యారు. రూరల్ ప్రజా సమస్యల పరిష్కర వేదికలో పలు ల్యాండ్ సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు తహశీల్దార్ మోహన్‌కుమార్ స్వీకరించారు.అదే విధంగా అర్బన్ తహశీల్దార్ ప్రజా సమస్యల వేదికకు రెండు అర్జీలు వచ్చినట్లు తహశీల్దార్ హరికుమార్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కర వేదిక కార్యక్రమానికి దుమ్మా కొట్టిన అధికారుల వివరాలను కలెక్టర్ దృష్టికి తీసుకపోతామని తహశీల్దార్ హరికుమార్ తెలిపారు.

14వ బెటాలియన్ లో క్రీడా మహోత్సవం ప్రారంభం

బుక్కరాయసముద్రం నవంబర్ 25 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల పరిదిలోని జంతులూరు గ్రామ సమీపంలో ఉన్న 14వ పోలీసు బెటాలియన్ నందు సోమవారం 3వ వార్షిక క్రీడా మహోత్సవం 2024ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి కమాండెంట్ కె.ప్రభుకుమార్ చేతుల మాదుగా క్రీడలను ప్రారంబిం చడం జరిగింది.ఈ క్రీడా మహోత్సవం నందు ఆఫీసర్స్ ఆఫీసర్స్ సిబ్బంది అందరు వివిద ఆటలనందు ఉత్సహంగా మానసిక ఉల్లాసంతో మూడురోజులు పాటు నిర్వహిం చనున్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ కేశవరెడ్డి,డిఎస్‌పి ప్రసాద్‌రెడ్డి,ఆర్‌ఐలు ఆఫీసర్స్ సిబ్బంది తదితిరులు పాల్గొన్నారు.

కమాండెంట్ కు అభినందనలు తెలుపుతున్న క్రీడాకారులు

మహాధర్నాను విజయవంతం చేద్దాం

ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి.చిన్నప్ప యాదవ్

కరపత్రాలను పంపిణీ చేస్తున్న ఏపి రైతు సంఘం నేతలు

శింగనమల, నవంబర్ 25 ప్రభాతవార్త

రైతులు పండించిన పంటల కు గిట్టుబాటు ధర కల్పించా లని, కార్మికుల హక్కులను కా లరాసే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని ప్రభు త్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని నేడు జిల్లా కేంద్రం లోని కలెక్టరేట్ వద్ద ఏపి రైతు సంఘం కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేద్దామని ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి.చిన్నప్ప యాదవ్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రం లో కరపత్రాలను వారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.. కేంద్ర ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా రైతులను, కార్మికులను వ్యవసాయ కూలీలను పెడచెవిన పెట్టిందని, వ్యవసాయానికి సరైన బడ్జెట ్‌లేక, గిట్టుబాటు ధర కల్పించక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రన్నా రు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు న్యాయం చేయా లన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు మధుయాదవ్, సిపిఐ సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, నారప్ప, చంద్రశేఖ ర్, భయన్న, చెన్నప్ప, రవీంద్రరెడ్డి, కోనప్ప, బాలరెడ్డి, చితంబరప్ప తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ అనుపమజేమ్స్, టి.బి విభాగం వైద్యాధికారి శిరీష లు కలిసి మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం తనిఖీ చేశారు..టి.బి.మరియు కుష్టు కేసుల వివరాలను వైద్య అధికారిని అడిగి రికార్డులను పరిశీలించారు... ఈ కార్యక్రమంలో పిహెచ్సి వైద్యులు గౌతమి,మంజుల పాల్గొన్నారు..

విద్యార్థులకు వైద్య పరీక్షలు

విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

గార్లదిన్నె, నవంబర్ 25 ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ నందు సోమవారం రాష్ట్రీయ బాలల స్వాస్త్ కార్యక్రమంలో భాగంగా మండలవైద్యాధికారి డాక్టర్ గౌతమి అధ్వర్యంలో విద్యార్థు లకు వైద్య పరీక్షలు నిర్వహిం చారు..పిల్లలకు ఎత్తు, బరువు, బి.పి., హిమోగ్లోబిన్ శాతం, మధుమేహ రక్త పరీక్షలు చేసి వాటి వివరాలను బాల ఆరోగ్య రక్ష పోర్టల్‌లో అప్లోడ్ చేశారు.. పాఠశాలలో మొత్తం 342 మంది విద్యార్థులకు పరీక్షలు చేశారు..కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు సుంకన్న, సిహెచ్ఓ లోకనాథ్, పిహెచ్ఎన్ అరుణ, ఎంపిహెచ్ ఈఓ నాగేశ్వరయ్య, సూపర్ వైజర్ కృషమోహన్, ఏఎన్ఎమ్ లు,ఏంఎల్హెచ్పి లు,మగ ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టీబీ,కుష్ఠు రోగుల రికార్డు పరిశీలన..

గార్లదిన్నె నవంబర్ 25ప్రభాత వార్త : ఎయిడ్స్ లెప్రసి జిల్లా అధికారి

భవిష్యత్ ఎలక్ట్రానిక్ వాహనాలదే

- సదస్సులను సద్వినియోగం చేసుకోండి - జెఎన్‌టియు విసి సుదర్శన్‌రావు

అనంతపురం సిటీ, నవంబర్ 25 ప్రభాతవార్త

ప్రస్తుతం ఎలక్ట్రానిక్ వాహనాల ప్రాధాన్యత పెరిగిందని భవిష్యత్తు ఎలక్ట్రానిక్ వాహనాల ప్రాధాన్యత మరింత పెరుగుతుందని జెఎన్‌టియు విసి సుదర్శన్ రావు పేర్కొన్నారు. జేఎన్‌టియుఏ ఎలక్ట్రానిక్ విభాగం ఆధ్వర్యంలో ఐదు రోజులపాటు నిర్వహించనున్న ప్రొఫెషనల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ సదస్సును ఆన్‌లైన్ ద్వారా జేఎన్‌టియు విసి సుదర్శన్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధ్యాపకులు కొత్తకొత్త నైపుణ్యాలను అభివృద్ధి పరుచుకుని విద్యార్థులకు వివరించాలని ఆయన సూచించారు. నైపుణ్యాలు అభివృద్ధి చేసుకున్న వారంతా ప్రస్తుతం ఉన్నత శిఖరాలను అధిరోహించారని ఇలాంటి సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఐదు రోజులపాటు సదస్సులు నిర్వహిస్తున్నఎలక్ట్రానిక్ విభాగాన్ని ఆయన అభినందించారు. కార్యక్రమానికి గెస్ట్ ఆఫ్ హానర్‌గా హాజరైన భాస్కంబాబు మాట్లాడుతూ. ప్రస్తుత సమాజంలో చదువుతోపాటు నైపుణ్యాలకు ఎంతో ముఖ్యపాత్ర ఉందన్నారు. ఇలాంటి సదస్సుల వల్ల నూతన ఆవిష్కరణలపై విద్యార్థులు, బోధన సిబ్బందికి మంచి అవగాహన ఏర్పడుతుందన్నారు. ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ డైరెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ.. ఎలక్ట్రికల్ ఇంజి నీరింగ్ అభ్యర్థులు, విద్యార్థులు పరిశోధన చేసి కొత్త ప్రాజెక్టులను రూపొందించాలని సూచించారు. విద్యుత్ శక్తిని సక్రమంగా ఉపయోగించాలంటే వాటి పరికరాల డిజైన్లు ఎంతో అవసరం అన్నారు. ఈ కార్యక్రమాన్ని జేఎన్‌టియుఏ ప్రిన్సిపాల్ చెన్నారెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కార్యక్రమానికి కన్వీనర్‌గా డాక్టర్ రామశేఖర్‌రెడ్డి, కోఆర్డినేటర్‌గా ఆచార్య సుజాత, కోకోఆర్డినేటర్‌గా భరత్‌కుమార్, నాగభూష ణంలు వ్యవహ రించనున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రతినిధులు, సీనియర్ ఆచార్యులు, పలువురు డైరెక్టర్లు పాల్గొన్నారు.

సదస్సులు ప్రారంభిస్తున్న జెఎన్‌టియు ప్రిన్సిపాల్ చెన్నారెడ్డి

ప్రత్యామ్నాయ పంటలే శరణ్యం

- గౌతమ్ బుద్ధ రైతు సమాఖ్య అధ్యక్షులు డా.యం.సురేష్‌బాబు

అనంతపురం, నవంబర్ 25 ప్రభాతవార్త బ్యూరో

ఈ సంవత్సరం ఖరీఫ్‌లో వర్షాలు ఆలస్యం కావడంతో సాధారణంగా ఎక్కువ మోతాదులో వేసే వేరుశనగ, పత్తి కాకుండా ప్రత్యామ్నాయ పంటలే శరణ్యమని గౌతమ్ బుద్ధ రైతు సమాఖ్య అధ్యక్షులు డా.యం.సురేష్‌బాబు పేర్కొ న్నారు. సోమవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ.. ఆముదం, కంది, కొర్ర, దనియాలు, వాము, రాగి, ఉలవ, శనగ ఎక్కువ దిగుబడి ఉంది. పూత కాయ విపరీతంగా ఉంది. అకాల వర్షాలు, వాతావర ణం మార్పు, మంజు కురవడ ంతో పంట ఏపుగా పెరిగింది. రైతులు అపరాలపై ఆధారపడాల్సిన పరిస్థితి దాపురించింది. ప్రధాన పంట పూర్తిగా నష్టం వచ్చిన, ప్రత్యామ్నాయ పంట కొంత మేరకు ఉపశమనాన్ని ఇస్తుందని భావిస్తున్నారు. రైతుకలు పెట్టుబడి సాయం ఇస్తామన్న ప్రభుత్వం ఖరీఫ్ పోయింది, రబి పోయింది ఇంత వరకు నయాపైసా ఇవ్వలేదు. గత సంవత్సరం వచ్చిన వరదలకు ఈ సంవత్సరం జులై నెలలో కేంద్ర బృందం పర్యటించి ఫోటో స్టాల్ సందర్శించి ఎటు తేల్చకుండా పోయారు. పంట నష్టం, రైతు భరోసా, ఇన్‌పుట్ సబ్సిడి, ప్రాంప్టు రీ పేమెంట్ ఇన్సెంటివ్ పదాలు రైతులు మరచి పోయారు. మరోవైపు వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించడానికి సిద్ధమవుతున్నారు. గత ప్రభుత్వం ఐదు సంవత్సరాల క్రింద రాష్ట్రంలో చిన్న సన్నకారు కౌలు రైతుల సంక్షేమం కోసం ప్రవేశ పెట్టిన కష్టమర్ హైరింగ్ సెంటర్ పథకం అటకెక్కిం దన్నారు. కేవలం ఒక వర్గం ప్రయోజనం కోసం రైతు భరోసా కేంద్రాలు వెలసినట్లు కనిపిస్తోందన్నారు. గ్రామాలు, గ్రామస్తులు అధిక పరిజ్ఞానం కలిగి ఉన్నారని ఎప్పటికప్పుడు మారుతున్న ప్రకృతికి అనుగుణంగా జీవించ డంలో వారి నైపుణ్యాన్ని అర్థం చేసుకోవడం వాటిని నిజ జీవితంతో అన్వ యించుకోవడం ప్రతి రైతు కర్తవ్యం. ప్రకృతితో మమేకమవుతూ సేంద్రీయ వ్యవసాయాన్ని సుస్థిర అభివృద్ధి వైపు తీసుకుపోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

డా.యం.సురేష్‌బాబు

స్వర్ణ పంచాయతీల పనితీరును పర్యవేక్షించిన జిల్లా పంచాయతీ అధికారి

అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 25 ప్రభాతవార్త

జిల్లా వ్యాప్తంగా స్వర్ణ పంచాయతీల పనితీరు ఇంటి పన్నుల కంప్యూటరీకరణ, హౌస్ టు హౌస్ జియో ట్యాగింగ్ సర్వేను నిర్దేశించిన సమయానికి పూర్తి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి టి.నాగరాజు నాయుడు పేర్కొన్నారు. సోమవారం జిల్లా పంచాయతీ కార్యాలయంలో పలు అంశాలపై చర్చించారు. ఇందులో భాగంగా కళ్యాణదుర్గం మండలం బోరంపల్లి, అలాగే మండల వ్యాప్తంగా వున్న పంచాయతీలతో పాటు ఆత్మకూరు నియోజకవర్గంలోని పంపనూరు పంచాయతీ కూడా పరిశీలన చేశామన్నారు.

ఇందులో భాగంగా స్వర్ణ పంచాయతీ పోర్టల్‌లో ఇంటి పన్ను వివరాలు కంప్యూటరీకరణ, హౌస్ టు హౌస్ జియో ట్యాగింగ్, ఇతర సర్వేలను నిర్దేశించిన గడువులోపు పూర్తి చేయాలని అలాగే సచివాలయం ఉద్యోగులు తప్పనిసరిగా ప్రతి రోజు నిర్ణీత సమయంలో బయోమెట్రిక్ హాజరు వేయాలని ఆదేశించారు. ఈ పరిశీనలో ఆయా మండల విస్తీర్ణ అధికారులతో పాటు సచివా లయం ఉద్యోగులు కూడా కలిసి పనిశామ న్నారు. అలాగే పంచాయతీల్లో నీటి కొరత, పురవీధుల పరిశుభ్రత, వీధిలై ట్లు ఏర్పాటు చేసే విషయంలో పంచాయతీ కార్యదర్శుల పనితీరు మెరుగు పర్చుకోవా లన్నారు. గ్రామ పం చాయతీ లను ఆదర్శంగా వుం డాలన్నదే ప్రభుత్వ ఉద్దేశానికి అనుగుణంగా కార్యదర్శులు పనిచేయా లని ఆయన పేర్కొన్నారు.

పలు అంశాలపై చర్చిస్తున్న జిల్లా పంచాయతీ అధికారి నాగరాజునాయుడు

ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం అనంతపురం జిల్లా యూత్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా క్రాంతికుమార్ - వాల్మీకి బోయ సంఘం జిల్లా అధ్యక్షులు బోయ మాధవయ్య

అనంతపురం జిల్లా యూత్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా క్రాంతికుమార్‌ను అభినందిస్తున్న దృశ్యం

అనంతపురం అర్బన్, నవంబర్ 25 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం అనంతపురం జిల్లా యూత్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా క్రాంతి కుమార్ ఎన్నికయ్యారు. తనను ఎన్నుకోవడం పట్ల క్రాంతికుమార్ రాష్ట్ర కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం నగరంలోని వాల్మీకి భవన్‌లో రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో వాల్మీకి యూత్ వింగ్ వర్కింగ్ సంఘాన్ని ఎన్నుకోవడం జరిగింది. జిల్లా ప్రొఫెషనల్ వింగ్ వైస్ ప్రెసిడెంట్‌గా ఏనుపుగొడ్ల నాగరాజు, జిల్లా ఈసి మెంబర్‌గా చెడిపోతుల వెంకటేష్, రుద్రంపేట జనరల్ సెక్రెటరీగా ముట్టాల పెద్దన్నను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎములపల్లి చెడిపోతుల కేశవ, రాష్ట్ర గౌరవాధ్యక్షులు రామలింగయ్య, జిల్లా అధ్యక్షులు మాధవయ్య, అనంతపురం టౌన్ ప్రెసిడెంట్ కుళ్లాయప్ప, అనంతపురం టౌన్ ప్రధాన కార్యదర్శి ముత్యాలు, జిల్లా జనరల్ సెక్రెటరీ చలపతి, జిల్లా ప్రొఫెషనల్ వింగ్ ప్రెసిడెంట్ బాలకృష్ణ, బుక్కరాయసముద్రం మండల అధ్యక్షుడు ఆదినారాయణ, బండమీదపల్లి తలారి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

చెరువువాండ్లపల్లిలో బోరు బావుల రైతులకు రహదారి కల్పించండి

పాడైపోయిన పైపులైను

కాలినడకకు దారిలో కూడా చదును చేసిన రైతు

నల్లచెరువు,
నవంబర్ 24 ప్రభాతవార్త:

నల్లచెరువు మండల పరిది లోని చెరువువాండ్లపల్లి గ్రామ ంలో బోర్ల వద్దకు వెళ్లేందుకు దారి లేక రైతులు నానా ఇక్కట్లు పడుతున్నారు. వివరాల్లోకి వెళ్లితే గ్రామం నుండి గతంలో బోర్లు వద్దకు వెళ్లాలంటే చెరువు దారి గుండా వెళ్లేవారు అయితే ఇటీవల కురిసిన వర్షాలకు చెరువు నిండడంతో దాదాపు 15 మంది రైతులు బోరు బావులకు వద్ద వెళ్లాలంటే చెరువు పక్కన సీరం చలపతి పొలం గఉండా వెళ్లాల్సి ఉంది. అయితే ఆ రైతు ఎవరుననీ వెళ్లవద్దని అంక్షలు విధించాడు. తన పొలం జెసిపితో చదును చేసి కం ప ఏర్పాటుకు ప్రయత్నిస్తు న్నాడు. గతంలో ఆయన పొలం గుండా కలి నడకదారి ఉన్నాదని రైతు లు పేర్కొన్నారు. సంబంధిత అధికారులు స్పందించి పొలాన్ని సర్వే చేయించి రహదారిని కల్పిం చాలని తహసీల్దార్ రవికు మార్‌కు రైతులు వినతిపత్రం అందజేశారు. సీరం చలపతి అతనని పొలానికి ఏర్పాటు చేసు కున్న భూమిలో ఉన్న పైప్లేన్ కూడా పాడైపోయిందని ఆరమ డక నాగార్జున రెడ్డికి సుమారు 10,000దాకా నష్టపోయానని ఆవేదన వ్యక్తం చేశాడు. అధికారులు చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని వారు కోరారు.

ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాల్సిందే

- శింగనమల సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కౌలుట్లయ్య

శింగనమల,
నవంబర్ 25 ప్రభాతవార్త

డ్రైవర్లందరూ ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగాపాటిం చాలని సిఐ కౌలుట్లయ్య పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రం లోని సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌కార్యాలయం వద్ద సిఐ కౌలుట్లయ్య, ఎస్ఐ శరత్ చంద్ర ఆధ్వర్యంలో మండల కేంద్రం లోని ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. డ్రైవర్లందరూ తప్పకుండా డ్రైవింగ్ లైసెన్స్, యూనిఫాం, బండికి ఉండాల్సిన పేపర్లన్నీ తప్పకుండా తమ వద్ద ఉంచుకోవాలన్నారు. ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదన్నారు. ఓవర్‌స్పీడ్, మద్యం తాగి ఆటోలు నడపరాదన్నారు. ట్రాఫిక్ రూల్స్‌ను పాటిస్తూ ప్యాసింజర్లను క్షేమంగా వారి గమ్యస్థానాలకు

04ATP25_04ATP25.qxd 25-11-2024 PM 11:06 Page 1

ప్రజాసమస్యల పరిష్కార వేదికకు విశేష స్పందన

- హాజరైన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మరియు వివిధ శాఖల అధికారులు

కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 25 ప్రభాతవార్త:

కళ్యాణదుర్గం రెవెన్యూ డివిజనల్ స్థాయిలో ఏర్పాటు చేసిన ప్రజాసమస్యల పరిష్కార వేదికకు హాజరు అయ్యారు. ఈ కార్యక్రమాన్ని డివిజనల్ స్థాయి లో ప్రజలు పెద్ద ఎత్తులో హాజరు అయ్యి వారి సమస్యలను వినతి పత్రం రూపంలో జిల్లా కలెక్టర్ కు తెలుపుకున్నారు. డివిజనల్ స్థాయిలో అన్ని శాఖల అధికారులు ఈ కార్యక్రమానికి హాజరు అయ్యారు. సమస్యల పరిష్కారంకు సంభందిత శాఖా అధికారులకు సమస్య పరిష్కారం అయ్యే విధంగా చూడాలి అని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కలెక్టర్ పత్రికావిలేకర్లతో మాట్లాడుతూ ప్రజల సమస్యలు తొందరగా పరిష్కారం అయ్యేలా చూస్తామని అన్నారు. కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు నియోజకవర్గం అభివృద్ధి పనుల విషయమై కలెక్టర్ తో కాసేపు చర్చించినట్టు సమాచారం. అలాగే అక్కడ ఉన్న ప్రజలతో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇలాంటి గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ యంత్రాంగం అంత ఇక్కడే ఉందని జిల్లా కేంద్రం కి పోలేని ఎంతో మందికి ఇది సువర్ణ అవకాశం అని అన్నారు. తెదేపా కార్యకర్తలతో పరిపాలన సౌలభ్యం విషయంలో ఏదైనా లోటు ఉన్న యడల కలెక్టర్ దృష్టికి తీసుకె ళ్ళాలి అని తర్వాత కలెక్టర్‌తో చర్చించి పరిపాలన సౌలభ్యంలో సమస్య లేకుండా చేస్తాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, ప్రజాసం ఘాలు, తెదేపా నాయకులు, కార్యకర్తలు, వి విధ శాఖ అధికారులు హాజరైయ్యారు.

ప్రజాసమస్యల పరిష్కార వేదికలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే, కలెక్టర్‌లు

అన్ని వర్గాల అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

- అనంత అభివృద్ధి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌తోనే సాధ్యం

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాల్మీకి కార్పోరేషన్ డైరెక్టర్ పిఎల్ఎస్ మూర్తి

అనంతపురం అర్బన్, నవంబర్ 25 ప్రభాతవార్త

రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారాలోకేష్‌తోనే సాధ్యమవుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాల్మీకి కార్పోరేషన్ డైరెక్టర్ పిఎల్ఎన్ మూర్తి తెలిపారు. అనంతపురంలోనిఅర్బన్ టిడిపి కార్యాలయంలో తనకు బాధ్యతగా వాల్మీకి కార్పోరేషన్ డైరెక్టర్ పదవి అప్పగించినందుకు కృతజ్ఞతతో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌ను సన్మానించారు.

తెలుగుదేశం పార్టీలో పార్టీ కోసం ప్రజల కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికీ కచ్చితంగా గుర్తింపు వస్తుం దన్నారు. అనంతపురం నగరంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సహకారంతో ప్రతీ కార్యకర్త పార్టీలో ఉన్నత స్థానాలకు చేరుతారని పేర్కొన్నారు. అనంతపురం అభివృద్ధి సైతం ఎమ్మెల్యేతోనే సాధ్యమవుతుందని తెలిపారు. వాల్మీకి కార్పోరేషన్ డైరెక్టర్‌గా పదవి అప్పగించినందుకు బాధ్యతగా ప్రజల అభివృద్ధికి పని చేస్తానని తెలిపారు. కార్పోరేషన్ ద్వారా వాల్మీకి ప్రజలకు రుణాలను మంజూరు చేయించి ఆర్థిక తోడ్పాటునంది ంచడానికి బాధ్యతగా కృషి చేస్తానని తెలిపారు. తెలుగుదేశం పార్టీలో పని చేస్తున్న ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు లభిస్తుం దన్నారు. వాల్మీకి కార్పోరే షన్ డైరెక్టర్‌గా ఎంపిక అ యినందుకు ఎమ్మెల్యే తోపా టు తెలుగుదేశం పార్టీ శ్రేణులు, పిఎల్ ఎన్ మూ ర్తికి శుభాకాంక్షలు తెలిపా రు. వాల్మీకి కార్పోరేష న్ డైరెక్టర్‌గా పదవీ బాధ్యత అప్ప గించినందుకు కృతజ్ఞ తలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో చలపతి, ఈడిగ శ్రీనివాసులు, బెస్త చరణ్,బాబు, హేమంత్, అబ్దుల్, కుమార్, నూరల్లా, షఫీ, అజయ్, వినయ్, బాబా, మస్తాన్, గౌస్ శంకర్, బోయ చరణ్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాల్మీకి కార్పోరేషన్ డైరెక్టర్ పిఎల్ఎస్ మూర్తి

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్

- ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎంఎల్‌సి గుండుమల తిప్పేస్వామి

అమరాపురం, నవంబర్ 25 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో సోమవారం మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎంఎల్‌సి గుండుమల తిప్పేస్వామి ఆధ్వ ర్యంలో ప్రజాదర్బార్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మారుతిప్రసాద్, ఎంపిడిఒ రామారావు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, మాజీ ఎంఎల్‌సి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి చక్కటి వేదికగా ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రజల సమస్యలను అధికారులు పరిష్కరించడానికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా అధికారులు కూడా ప్రజా వినతులు స్వీకరించి తక్షణం స్పందించి న్యాయం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దాదాపు 100కుపైగా వివిధ సమస్యలపై ప్రజల నుండి వినతులను ఎమ్మెల్యే స్వీకరిం చారు. ముఖ్యంగా రెవెన్యూ, వెలుగు, మండల పరిషత్, విద్యుత్ తదితర శాఖలకు సంబంధించిన సమస్యలపై ప్రజలు అర్జీలను అందచేశారు. అదేవిధ ంగా మండలంలోని వెటర్నరీ డాక్టర్ లేని కారణంగా పశువులు, గొర్రెలు, మేకలకాపర్లు ఇబ్బందులు పడుతున్నట్లు మూగజీవాలు ఎక్కవగా మృత్యు¬ాత పడుతున్నట్లు తక్షణం వెటర్నరీ డాక్టర్‌ను నియమించాలని ఎమ్మెల్యే, మాజీ ఎంఎల్‌సిల దృష్టికి తీసుకొ చ్చారు. గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులను రెగ్యులర్ చేయాలని వినతిపత్రం అందచ శారు. అదేవిధంగా ఆర్‌అండ్‌బి రోడ్ల సమస్య లను పరిష్కరిం చాలని వినతు లు అందచేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ విన్సె ంట్‌పాల్, ట్రాన్స్‌కో ఎఇ సిద్ధేశ్వర, ఎంఇఒ రాఘవయ్య, వ్యవసా యాధికారి మంజు నాథ్, డాక్టర్లు అంబరీష్, జయకు మార్, గ్రామ కార్యదర్శి సుధాకర్, టిడిపి నాయకులు రాష్ట్ర టిడిపి కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్‌మూర్తి, మండలకన్వీనర్ గణేష్, మాజీ జెడ్‌పిటిసి నరసింహ మూర్తి, మాజీ కన్వీనర్, మాజీ ఎంపిపి కృష్ణమూర్తి, పట్టణా ధ్యక్షులు నాగరాజు, ఎస్‌సి సెల్ నియోజ కవర్గం అధ్యక్షులు జయకుమార్, మాజీ సర్పంచు విశ్వేశ్వర, నాగోనపల్లి మంజునాథ్, మారుతిప్రసాద్, దాదాపీర్, నియోజకవర్గం బిసి సెల్ ఉపాధ్యక్షులు మంజుతారక్, టిఎన్‌ఎస్‌ఎఫ్ కార్యదర్శి నవీన్, పార్లమెంట్ తెలుగుయువత ఉపాధ్యక్షులు రఘు, యువనాయకుడు కెఎన్‌ఎం శివకుమార్, మండల ఎస్‌సి సెల్ అధ్యక్షులు చన్నప్ప, మండల డీలర్ల సంఘం అధ్యక్షులు తిప్పేస్వామి, పట్టణ టిడిపి అధ్యక్షులు నాగరాజు, ఎంపిటిసిలు ఓంకార్ స్వామి, శ్వేతనగేష్, దాసరి రవి, మాజీ ఎంపిటిసి చంద్రప్ప, బంగారప్ప నాగరాజు, రాధాకృష్ణ, పాండు రంగప్ప, చంద్రప్ప, రామకృష్ణ, స్టూడియో హనుమంతు, కన్వీనర్ ప్రభాకర్, మండల ఐటిడిపి నింగేగౌడ్, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు కృష్ణమూర్తి, రవి, కుమార్‌స్వామి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాదర్బార్ నిర్వహిస్తున్న దృశ్యం

వినతులు స్వీకరిస్తున్న దృశ్యం

అయ్యప్ప, శివ, భవాని మాలదారులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో బిక్ష ఏ ర్పాటు

- మొదటి రోడ్డు శివాలయంలో భక్తి, శ్రద్ధలతో కార్యక్రమం

- మాలదారులకు స్వయంగా భోజనం వడ్డించిన ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం అర్బన్, నవంబర్ 25 ప్రభాతవార్త

కార్తీక మాసం సోమవారం రోజు సందర్భంగా అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్యాత్మిక సేవలో గడిపారు. నగరంలోని మొదటి రోడ్డు కాశీ విశ్వేశ్వర కోదండ రామాలయంలో అయ్యప్ప, శివ, భవానీ మాలదారులకు అన్నదానం చేశారు. స్తానిక టిడిపి నాయకులు ఆలయ నిర్వాహకులతో కలిసి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ముందుగా ఆలయ ంలో అయ్యప్ప, కాశీ విశ్వేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అనంతరం మాలదారులకు తన సొంత ఖర్చు లతో అన్నదానం చేశారు.

ఎమ్మెల్యే దగ్గుపాటి స్వయంగా మాలదా రు లకు బోజనం వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లా డు తూ.. పవిత్ర కార్తిక సోమ వారం మాలదారులకు అన్నదానం చేయడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితంలో ఆద్యాతి ్మకత అన్నది ఉండాలని, అది మనిషిని సన్మార్గ ంలో నడిపిస్తుందని దగ్గుపాటి అభిప్రాయ పడ్డారు.

స్వామివారి ఆశీస్సులను పొందుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి

మాల ధారులకు బిక్షను అందజేస్తున్న ఎమ్మెల్యే

అహుడా చైర్మన్ టిసి వరున్‌కు ఎమ్మెల్యే దగ్గుపాటి శుభాకాంక్షలు

- టిసి వరుణ్ పదేళ్లపాటు పడ్డ కష్ట ఫలితానికి ఈ పదవి వచ్చింది

- ఆయన కచ్చితంగా ఈ పదవికి వన్నెతెస్తారు : ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం అర్బన్, నవంబర్ 25 ప్రభాతవార్త

అహుడా చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన టిసి వరుణ్‌కు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ శుభాకాంక్షలు తెలియజేశారు. సోమవారం వరుణ్ ప్రమాణస్వీకారోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. తన ఛాంబర్‌లో వరుణ్‌ని కలిసి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెలే ్య దగ్గుపాటి మాట్లాడుతూ..

టిసి వరుణ్ పదేళ్ల పాటు పడిన కష్టానికి ప్రతిఫలంగా అహుడా పదవి వచ్చిందన్నారు. అహుడాపై ఉన్న అపనమ్మకాన్ని తొలగించి, స్థలం కొనే సామాన్యులకు న్యాయం చేయాలని సూచించారు. ఆయన ఈ పదవి అన్ని విధాలుగా న్యా యం చేస్తారని ఎమ్మెల్యే దగ్గు పాటి ప్రసాద్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో టిడిపి రాష్ట్ర నాయ కులు గంగారామ్, తెలుగుదే శం పార్టీ నాయకులు, కార్యక ర్తలు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

అహుడా చైర్మన్ వరుణ్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి

లింగ వివక్షతకు వ్యతిరేకంగా జాతీయ ప్రచార కార్యక్రమాలు

వాల్ పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

సత్య సాయి జిల్లా వైద్యము, నవంబర్ 25 ప్రభాతవార్త:

నేటి నుంచి డిసెంబర్ 23 వరకు 30 రోజులు పాటు దేశవ్యాప్తంగా కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో లింగ వివక్షతకు వ్యతిరేకంగా జాతీయ ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ తెలిపారు.సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో " జెండర్ ఆధారిత హింసపై పోరాటం" పై రూపొందించిన ప్రచార వాల్ పోస్టర్ల నుజిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో లింగ అసమానత్వ సమస్యలు ఎదుర్కోవడం కొరకు నిర్మాణాత్మకమైన విధానాలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా జెండర్ ఆధారిత హింసపై పోరాటం చేయడానికి సమాజం లోని ప్రతి ఒక్కరి బాధ్యత పెరగా లంటూ కలెక్టర్ పేర్కొన్నారు. ఈ జాతీయ ప్రచార కార్యక్రమంలో స్వయం సహాయక సంఘాలు ఇతర ప్రభుత్వ విభాగాలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, సామాజిక కార్యకర్తలు భాగస్వాములై కార్యక్ర మాలను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయసారథి, పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, డి ఆర్ డి ఏ పి డి నరసయ్య, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నాగరాజు, డిపిఓ సమత, తదితరులు పాల్గొన్నారు.

వాల్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం.

పిల్లాడిని చంపిన తండ్రి అరెస్ట్

- 26 సంవత్సరాల క్రితం కేసు ఛేధింపు - జిల్లా ఎస్‌పి వి.రత్న

పుట్టపర్తి, నవంబర్ 25, ప్రభాతవార్త

గత 26 సంవత్సరాల క్రితం 6 సంవత్సరాల చిన్నారిని హత్యచేసిన కేసులో నిందితుడిని సోమవారం అరెస్ట్ చేసినట్లు శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి వి.రత్న తెలియజేశారు. ఈ మేరకు జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్‌పి వివరాలను వెల్లడ ిస్తూ, గుడిబండ మండలం, దిన్నేహట్టి గ్రామస్తుడు గొల్ల చిత్తప్ప కొడుకు గొల్ల తిప్పేస్వామికి ఇప్పటికి 30 సం.ల క్రితం అదే గ్రామస్తురాలు తన మేనత్త పట్టేమ్మ కూతురు కరియమ్మతో వివాహం జరిగిందన్నారు. వారికి ఇద్దరు కొడుకులు సంతానం కాగా, తిప్పేస్వామి తన భార్య కరియమ్మ, రెండవ ప్రసవంలో ఏప్రిల్ నెల, 1998 సం.లో కొడుకు శివ లింగయ్య పుట్టగా, తిప్పేస్వామికి తన భార్య కరియమ్మ ప్రవర్తనపై అనుమానంతో తన చిన్న కొడుకు శివ లింగయ్య తనకు పుట్టలేదని భావించి 6 నెలలు పసికందును ఎలాగైనా చంపాలని పథకం ప్రకారం 02.10.1998 వ తేది ఉదయం 6.00 గంటలపుడు దసర పండుగ సందర్భంగా తన గ్రామం దిన్నేహట్టిలో మారెమ్మ జమ్మికట్ట వద్ద వారి కులాచారం మేరకు ప్రదక్షిణలు చేయాలని తన భార్యతో చెప్పి ఆమెను నమ్మించి చిన్న కొడుకు శివలింగయ్యను దిన్నేహట్టి దగ్గర పొలాలలో ఉన్న మారెమ్మ జమ్మికట్ట వద్దకు పిలుచుకునిపోయి అక్కడ తన భార్య కరియమ్మ తన కొడుకు శివలింగయ్యను ఎత్తుకుని జమ్మికట్ట చుట్టూ పదక్షిణలు చేస్తూ ఉండగా తన చిన్న కొడుకు శివలింగయ్యను బలవంతంగా లాక్కుని పరిగెత్తి తన తండ్రి చిత్తప్ప మామిడి తోట వద్దకు పోయి అక్కడ తిప్పేస్వామి తన కొడుకు శివలింగయ్యను గొంతు పిసికి చంపి అక్కడే గుంత తవ్వి పూడ్చి వేసి సాక్ష్యం లేకుండ చేసి పారిపొయాడన్నారు. పై విషయం గురించి కరియమ్మ 18.10.1998 తేది తనభర్త తిప్పేస్వామిపై గుడిబండ పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన ఫిర్యాదు మేరకుగుడిబండ పోలీసు వారు హత్య కేసు నమోదు చేవారని, అప్పటి నుండి ముద్దాయి పరారీలో ఉన్నాడన్నారు. ముద్దాయి గొల్ల తిప్పేస్వామి అలియాస్ కృష్ణ గౌడ్‌ను సోమవారం 25.11.2024 తేది ఉదయాన్నే దిన్నేహట్టి గ్రామనికి వచ్చి తన తమ్ముడు చిత్తప్ప, తన చెల్లెలు కేంచమ్మలతో కలిసి భూమి బాగ పరిష్కారాల గురించి అడిగి తరువాత మందలపల్లికి పోయి తనకు తెలిసిన పెద్దమనుషులతో భూమి బాగ పరిష్కరాల గురించి వేచి ఉండగా, మందలపల్లి బస్సు స్టాండ్ వద్ద ఉదయం 10:00 గంటలకు మడకశిర సిఐ రాజ్ కుమా ర్, గుడిబండ ఎస్ఐ ముని ప్రతాప్‌లు వారి సిబ్బందితోపాటు మందలపల్లికి పోయి గొల్ల తిప్పేస్వామిని అరెస్టు చేసినట్లు తెలిపారు. తన భార్య కరియమ్మ, తమ్ముడు చిత్తప్ప, చెల్లెలు కేంచమ్మలచే సదరు గొల్ల తిప్పేస్వామిని గుర్తింపు చేయించినారు. అరెస్టు చేసిన ముద్దాయి తిప్పేస్వామిని రిమాండ్ నిమిత్త కోర్టులో ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. సుమారు 26 సం.ల నుండి తప్పించుకుని తిరుగుతున్న ముద్దాయి తిప్పేస్వా మిని చాకచక్యంగా పట్టుకుని అరెస్ట్ చేసిన మడకశిర సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎ.రాజ్ కుమార్, గుడిబండ ఎస్ఐ ముని ప్రతాప్, వారి సిబ్బందిని, జిల్లా ఎస్పీ వి.రత్న, పెనుగొండ డి.ఎస్.పి వెంకటేశ్వర్లు అభినందించి, వారికి తగిన రివార్డులు అందజేశారు. నేరం చేసిన వారు ఎప్పటికీ తప్పించుకోలేరని జిల్లా ఎస్‌పి వి.రత్న అన్నారు. పెనుగొండ డిఎస్పి వెంకటేశ్వర్లు. మడకశిర రూరల్ సిఐ రాజ్ కుమార్ గుడిబండ ఎస్సై ముని ప్రతాప్ కానిస్టేబుల్.. మల్లికార్జున, పాతన్న, వెంకటేష్, నరేష్, మహమ్మద్ రఫీ, హోంగార్డ్ హరికుమార్ ఉన్నారు. విలేకరుల సమావేశంలో ఎస్‌పితో పాటు అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, పెనుగొండ డిఎస్‌పి వెంకటేశ్వర్లు, మడకశిర రూరల్ సిఐ రాజ కుమార్, ఎస్సి సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, ఎస్సి ఎస్ఐ ప్రదీప్ కుమార్, గుడిబండ ఎస్ఐ ముని ప్రతాప్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వివరాలను వెల్లడిస్తున్న జిల్లా ఎస్‌పి వి.రత్న

పోలీస్ సిబ్బందికి రివార్డులు అందిస్తున్న జిల్లా ఎస్‌పి

అహుడా చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, నవంబర్ 25 ప్రభాతవార్త

అహుడా చైర్మన్‌గా సోమవారం బాధ్యతలు స్వీకరించిన జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు టిసి.వరుణ్‌కు తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్‌తో కలిసి ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ శాలువా తో సత్కరించి పూల బొకేను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు, ఆకుల బాబు, సాయి తదితరులు పాల్గొన్నారు.

అహుడా చైర్మన్ టిసి. వరుణ్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

అహుడా చైర్మన్ టిసి వరుణ్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

భక్తరపల్లి జిల్లడగుంట బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై అధికారులతో సమావేశం

మడకశిర నవంబర్ 25 ప్రభాతవార్త:

మడకశిర మండలపరిధిలోని భక్తరపల్లి జిల్లడగుంట గ్రామాలలో వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి, శ్రీఆంజనే యస్వామి బ్రహ్మోత్సవాలు డిసెంబర్ 13 తేదీ నుండి డిసెం బర్ 19 వ తేదీ వరకు జరుగుతాయని బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల గురించి పోలీసు మరియు ఎండోమెంట్ అధికారుల తో సోమవారం టీటీడీ బోర్డు మెంబర్ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు మడకశిర తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గుండుమల తిప్పేస్వామి లు సమీక్ష సమావేశాన్ని నిర వ్హించారు.

బ్రహ్మోత్సవాలకు వచ్చు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఎండోమెంట్ మరియు అన్ని శాఖల అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి మండల నాయకులు గ్రామ ప్రజలు భక్తాదులు పాల్గొన్నారు.

దేవాలయంలో ప్రత్యేక పూజలు చేయిస్తున్న ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ

అధికారులతో సుమావేశమైన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ

నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో యువ ఉత్సవ్ పోస్టర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

కదిరి, నవంబర్ 25 ప్రభాతవార్త

నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించే జిల్లా స్థాయి యువుత్సవ్‌ను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పిలుపునిచ్చారు. సోమవారం ఎమ్మెల్యే నివాసంలో ఈ నెల 26, 27 తేదీలలో కదిరి బ్లూమూన్ విద్యా సంస్థల్లో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి యువ ఉత్సవ్ పోస్టర్లను ఎమ్మెల్యే కందికుంట వెంక టప్రసాద్ బ్లూమూన్ విద్యా సంస్థల చైర్మన్ మంచి శివశంకర్ యువకేంద్రం ప్రోగ్రామ్ ఇన్‌చార్జ్ శ్రీనివాసులు ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. యువ ఉత్సవ్‌లో భాగంగా యువతకు సైన్స్ మేళా, ఇండివిజ్వల్ యంగ్ రైటర్స్ కాంటెస్ట్, ఎన్ఆర్‌టి కాంటెస్ట్,ఫోటోగ్రఫీ కాంటెస్ట్, వర్క్‌షాప్స్, జిల్లా కల్చరల్ ఫెస్టివల్ కాంపేషన్ నిర్వహించడం జరుగుతుంది. ఇందులో గెలుపొందిన యువతకు కేంద్ర ప్రభుత్వం ద్వారా నగదు బహుమతి, ప్రశంసా పత్రాలు అందజేస్తామన్నారు. విజయధంకా మోగించినయువత రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందని, కావున ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి యువత పెద్ద ఎత్తున పాల్గొని యువఉత్సవ్‌ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ యువ కార్యకర్తలు మారుతి, వెంకటేష్, వాసుదేవలు పాల్గొన్నారు.

మాధక ద్రవ్య రహిత సమాజాన్ని నిర్మిద్దాం

- విద్యార్థుల అవగాహన సదస్సులో ఎక్సైజ్ సిఐ వీరారెడ్డి

కదిరి, నవంబర్ 25 ప్రభాతవార్త

మాదక ద్రవ్యాలు లేని సమాజాన్ని నిర్మిద్దామని కదిరి ఎక్సైజ్ సిఐ వీరారెడ్డి విద్యార్థులకు పిలుపునిచ్చారు. సోమవారం సత్యసాయి జిల్లా ఎక్సైజ్ ఉన్న తాధికారుల ఆదేశాల మేరకు కదిరి ఎక్సైజ్ సిఐ వీరారెడ్డి ఎస్ఐ శ్రీధర్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్‌టి ఎస్ఎన్ డిగ్రీ క ళాశాలలో మాదకద్రవ్యాలు, నాటుసారా, అక్రమ మద్యంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.. నల్లమందు, బ్రౌన్ షుగర్, కొకైన్, కొడాక్స్ మొదలగు మాదక ద్రవ్యాలు, డ్రగ్స్‌కి ఒక సారి అలవాటు పడితే ఇక దాని నుంచి వారికి విముక్తి ఉండదని, వాటి భారిన పడిన వారికి మరణమే శరణ్యమన్నారు. అందుకే యువత అటువంటి వాటి జోలికి పోకూడదని విద్యార్థులకు సూచించారు. డ్రగ్స్ మాఫియా యువతనే లక్ష్యంగా చేసుకుని, ఇందులో ఇంజినీరింగ్, మెడికల్, డిగ్రీ, కళాశాలల్లో, హాస్టళ్లలో పరిసర ప్రాంతాల్లో ఉన్న దుకాణాలకు సరఫరా చేస్తారన్నారు. డ్రగ్స్ కొరకు యువత ఎంతకైనా తెగిస్తుందని ఈ డ్రగ్స్‌కు అడిక్షన్‌కు గురైన వారు డబ్బులు లేక దోపిడీలకు పాల్పడే సంఘటనలు కూడా మనం చూశామని, ఇలాంటి పరిస్థితుల్లో నేరస్తులుగా మారి సమాజానికి ప్రమాద కరమైన వ్యక్తులుగా తయార వుతారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో యువత నాటుసారా, అక్రమ మద్యం, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ స్మిత, కళాశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎక్సైజ్ సిఐ వీరారెడ్డి

విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహిస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులు

జనగ గణనతోపాటే కుల గణన జరగాలి

- కలెక్టరేట్ వరకు ర్యాలీ.. వినతిపత్రం అందజేత

అనంతపురం అర్బన్, నవంబర్ 25 ప్రభాతవార్త

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జనగణనతోపాటు కుల గణన జరపాలని జిల్లా బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు విబి భాస్కర్‌బాబు డిమాండ్ చేశారు. బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకర్‌రావు పిలుపు మేరకు సోమవారం భాస్కర్‌బాబు ఆధ్వర్యంలో స్తానిక సంఘమేష్ సర్కిల్ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు బిసి నాయకులు, మేధావులు, విద్యార్థులు పెద్ద ఎత్తున ర్యాలీ చేపట్టారు. అనంతరం కలెక్టర్ వద్ద భైఠాయించి ధర్నా చేపట్టారు. ఆ తర్వాత స్పందన కార్యక్రమంలో అధికారులకు వినతపిత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు భాస్కర్‌బాబు మాట్లాడుతూ.. జాతీయ స్థాయిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జనగణన నిర్వహించ తలపెట్టాయన్నారు. ఈ జనగణనతోపాటు సమగ్ర కుల గ